# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం



www.manamepaper.com | గురువారం | 22 | అక్టోబర్ | 2026 | పేజీలు : 19


## పోలీసు అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

**జనసేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గడల శ్రీనివాసరావు**



**చుంచుపల్లి, అక్టోబర్ 21 (మనం న్యూస్)** : దేశ ప్రజల ప్రాణాలను కాపాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వీర పోలీసుల త్యాగాలు మరువలేనివని జనసేన పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని - మిగతా 2లో..

## పోలీసుల త్యాగాలు, సేవలు

# చిరస్మరణీయం







- కలెక్టర్ దివాకర టి ఎస్
- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం
- విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు సన్మానం
- స్మృతి పరేడ్లో పాల్గొన్న కలెక్టర్, పోలీస్ కమిషనర్

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం బ్యూరో)** :పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన స్మృతి పరేడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్తో కలిసి పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్లోని - మిగతా 2లో..

## అమరవీరుల

# త్యాగాలే స్ఫూర్తి

- ఎస్పీ రోహిత్ రాజు
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో నివాళులర్పించిన ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 21 (మనంప్రతినిధి)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అమరవీరుల స్థూపం వద్ద విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు శోక్ శస్త్ర నిర్వహించి అమరవీరులకు గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించి వీరమరణం పొందిన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. గత ఏడాది - మిగతా 2లో..

## సాయుధ పోరాట స్ఫూర్తితో

# రైతు సభలు

- నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండలో నిర్వహణ
- 37 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రైతు జాతీయ సభలు
- సభల్లో రైతు సంక్షేమానికి ఉద్యమ కార్యాచరణ
- పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 10,000 పెన్షన్ అందించాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం బ్యూరో)** : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ అయిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను అత్యంత ఉద్యమ స్ఫూర్తి తో నిర్వహించబోతున్నామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ వెల్లడించారు. నవంబర్ 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ చారిత్రాత్మక మహాసభల వివరాలను ఆయన బుధవారం ఖమ్మం లోని సుందరయ్య భవన్ లో జరిగిన - మిగతా 2లో..




## ఘనంగా

# ఆయుధపూజ

## పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్)** : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటీ అర్మ్‌డ్ రిజర్వ్‌డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ కార్యక్రమంలో పాల్గొని పోలీస్ శాఖ ఆయుధాలు, వాహనాలకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించిన పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో - మిగతా 2లో..

## పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం...

**(మొదటిపేజీ తరువాయి)**

పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్, పోలీస్ కమిషనర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరులను స్మరించుకుని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం లడక్ సరిహద్దు ప్రాంతంలో ప్రాణ త్యాగం చేసిన వీరుల స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది పోలీస్ శాఖ నిత్యం ప్రదర్శించే నిబద్ధత, త్యాగం, గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో ప్రగతికి తోడుగా ప్రజలకు భరోసా, రక్షణ కల్పిస్తూ శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు అండగా నిలుస్తున్న కుటుంబసభ్యుల త్యాగాలను కూడా సందర్భంగా స్మరించుకోవాలని తెలిపారు.

**– మారుతున్న నేరాలకు అనుగుణంగా ఆధునిక పోలీసింగ్**

ప్రస్తుతం నేరాల స్వరూపం వేగంగా మారుతోందని, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు సహా కొత్త తరహా నేరాలు వెలుగు లోకి వస్తున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా అరికట్టేందుకు పోలీసింగ్ విధానాలను ఆధునీకరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్లో వినియోగించడంలో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధనలో పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం రెండు ముఖ్యమైన విభాగాలని, పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.

**– అమరవీరుల త్యాగాలు దేశానికి స్ఫూర్తి**

పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో చైనా సైనికులతో పోరాడుతూ దేశ సరిహద్దులను కాపాడే క్రమంలో 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. చివరి శ్వాస వరకు దేశ రక్షణ కోసం పోరాడిన వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకుంటున్నామని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు రక్షణ కల్పించడం, నేరాలను నియంత్రించడం వంటి బాధ్యతలను పోలీసులు నిరంతరం నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో నక్సలిజం, తీవ్రవాద సమస్యలు తీవ్రంగా ఉండేవని, పోలీసుల నిరంతర కృషి, త్యాగాల ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, పోలీస్ కమీషనర్ సునీల్దత్లు శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా నలుగురు పోలీసు సిబ్బంది తమ ఇంటి స్థలాలకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడంతో పాటు సంబంధిత ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. కేటాయించిన స్థలాలను స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏ ఆర్ డిసిపిలు కుమారస్వామి, విజయబాబు, ఏ ఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఏసీపీలు రమణమూర్తి, మహేష్, సాంబరాజు, నర్సింహారావు సిఐలు, ఆర్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

**(మొదటిపేజీ తరువాయి)**

వీర పోలీసు అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజల భద్రతే పరమావధిగా భావించి, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి దేశం కోసం అమరులైన పోలీసుల సేవలు, త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించే పోలీసుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఒక పోలీసు అధికారి విధులకు వెళ్లినప్పుడు తిరిగి వస్తాడని ఎదురుచూసే తల్లి, క్షేమంగా ఇంటికి చేరుకుంటాడని ఆశించే భార్య, నాన్న రాక కోసం ఆత్రుతగా ఎదురుచూసే పిల్లలు ఉంటారని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినప్పుడు ఆ కుటుంబాల్లో తీరని విషాదం, చెరిగిపోని జ్ఞాపకాలు, జీవితాంతం వెంటాడే వేదన మిగులుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజల భద్రత కోసం తమ కుటుంబాల ప్రేమానురాగాలను పక్కనపెట్టి, కర్తవ్య నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని స్పష్టం చేశారు.

**పోలీసు అమరవీరుల సేవలు ఒక్క రోజుకే పరిమితం కావు..**

పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను కేవలం ఒకరోజు స్మరించుకోవడంతో సరిపెట్టకూడదని, వారి ధైర్యసాహసాలు, అంకితభావం, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. దేశంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణకు పోలీసులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి త్యాగాలను యావత్ సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరులు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారు చూపిన ధైర్యసాహసాలు, చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. వారి త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల సేవలకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని డాక్టర్ గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో రైతు సభలు

**మొదటిపేజీ తరువాయి**

మీడియా సమావేశంలో వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఖమ్మం జిల్లాలో 26వ మహాసభలు జరిగాయని, సరిగ్గా 37 సంవత్సరాల తర్వాత మళ్లీ 1979లో ఖమ్మంలోనే జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు 37 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత స్వతంత్ర తెలంగాణ గడ్డపై ఈ జాతీయ మహాసభలు జరగడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 15న మహాసభల ప్రారంభం సందర్భంగా 15 వేల మంది క్రమశిక్షణ కలిగిన రెడ్షర్ట్ వాలంటీర్లతో భారీ ప్రదర్శన, కవాతు నిర్వహిస్తున్నామని, అలాగే లక్ష మందికి పైగా రైతులతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**మహాసభల్లో పోరాట కార్యాచరణ**

నల్లగొండలో జరగబోయే జాతీయ మహాసభల్లో భారత వ్యవసాయ రంగం, రైతాంగ భవిష్యత్తుపై లోతైన చర్చలు జరిపి, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేసే కార్యాచరణను రూపొందిస్తామని పోతినేని సుదర్శన్ వెల్లడించారు. పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 10,000 పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'కనీస మద్దతు ధరల చట్టం' తీసుకురావాలని స్పష్టం చేశా రు. అఖిల భారత రైతు సంఘం ఆవిర్భవించి దాదాపు 90 సంవత్సరాలు పూర్తి కావస్తోందని, దేశ స్వాతంత్ర్యం, రైతాంగ హక్కులు, వ్యవసాయ రంగా పరిరక్షణ కోసం చారిత్రాత్మక ఉద్యమాలు నడిపిన ఘనత ఈ సంఘానికే దక్కుతుందని అన్నారు.

**కార్పొరేట్ కొమ్ముకాసే ఒప్పందాలు రద్దు చేయాలి**

కేంద్రంలో అధికారంలోకి రావడానికి ముందు నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అనేక వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని పోతినేని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పక్కాగా అమలు చేస్తామని, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ మాటలన్నింటినీ తుంగలో తొక్కిందని విమర్శించారు. దేశ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేస్తూ, కార్పొరేట్ శక్తులకు, బహుళజాతి కంపెనీలకు ధారాదత్తం చేసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా 2020లో తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 440 సంఘాలను ఏకం చేసి, ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాది పాటు చారిత్రాత్మక పోరాటం నడిపి కేంద్ర ప్రభుత్వాన్ని దిగివచ్చేలా చేసిన ఘనత ఏఐకేఎస్కు ఉందన్నారు. ప్రస్తుతం అమెరికా వంటి విదేశీ బహుళజాతి సంస్థలు, కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం భారతీయ రైతాంగాన్ని, వ్యవసాయాన్ని మోదీ ప్రభుత్వం బలిపెడుతోందని, వివిధ దేశాలతో చేసుకుంటున్న ఒప్పందాలు దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు.

**కనీస మద్దతు ధరల నిర్ణయంలో తీవ్ర అన్యాయం**

దేశంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత తగ్గిపోవడమే కాకుండా పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించే పద్ధతి అత్యంత అన్యాయంగా ఉందనడానికి ప్రస్తుత పరిస్థితులే నిదర్శనమని సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించడంలోనూ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలను నియంత్రించడంలోనూ ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైందన్నారు. వరి, బియ్యం, రసాయన ఎరువులు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో, ఈ సంవత్సరం మొక్కజొన్న పంటకు కేవలం 10 రూపాయలు మాత్రమే పెంచడం రైతులను తీవ్రంగా మోసం చేయడమేనని ఎత్తిచూపారు. ఒకవైపు రైతులను ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ప్రభుత్వం చెబుతూనే, మరోవైపు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించకుండా తీవ్ర అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయంలో నిరంతరం పెరుగుతున్న పెట్టుబడి వ్యయంతో పోలిస్తే వస్తున్న ఆదాయం చాలా స్వల్పంగా ఉండటంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఈ రైతాంగ అప్పుల భారాన్ని తగ్గించి వ్యవసాయ సంక్షోభానికి శాశ్వత పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన విద్యుత్ విధానం, విద్యుత్ సవరణ బిల్లులు దేశ రైతాంగం పాలిట మరణశాసనంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్, సరసమైన ధరలకు విద్యుత్ లభించే హక్కులను లాక్కొని, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ రంగానికి అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా ప్రశ్నార్థకంగా మారుతుందని విమర్శించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు సరైన భద్రత కల్పించేలా రైతు బీమా చట్టంలో సమూల మార్పులు చేసి మెరుగైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉచిత విద్యుత్ హక్కుతో పాటు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలే స్ఫూర్తి

**(మొదటిపేజీ తరువాయి)**

నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల పేర్లను ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువ లేనివని పేర్కొన్నారు. వారి త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైన్యంతో జరిగిన పోరాటంలో ప్రా ణాలు కోల్పోయిన పది మంది పోలీస్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా 1962 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. 2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు విధి నిర్వహణలో వీరమరణం పొందిన 154 మంది పోలీస్ సిబ్బందిని స్మరించు కోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నలుగురు పోలీస్ సిబ్బంది ఉన్నారన్నారు. దేశభద్రత, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల ని యంత్రణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఉగ్రవాదం, నక్సలిజం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, ఏఆర్ డిఎస్పి సత్యనా రాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బం ది పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు.

## ఘనంగా ఆయుధపూజ

**(మొదటిపేజీ తరువాయి)**

అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏ ఆర్ అడిషనల్ డిసిపిలు కుమారస్వామి, విజయబాబు, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఎస్బీ ఏసీపీ మహేష్, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, శంకర్, అశోక్ పాల్గొన్నారు.



మనం
ఖమ్మం
ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం



# అపూర్వ కలయిక.. ఆత్మీయ బంధాల వేదిక



- ఖమ్మంలో ఘనంగా గడల వంశీయుల సమ్మేళనం
- ప్రజాసేవలో రాణించేందుకు ఆశీర్వదించాలి
- డాక్టర్ గడల శ్రీనివాసరావు

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్) :** ఎక్కడా జరగని విధంగా రక్తసంబంధాలు, అనుబంధాలకు పెద్దపీట వేస్తూ గడల వంశీయులు, వారి ఆడబిడ్డల కుటుంబాల ఆత్మీయ కలయిక బుధవారం ఖమ్మంలో అత్యంత వైభవంగా జరిగింది. సుమారు 50 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న వంశీయులు, ఆడబిడ్డలు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ హెల్త్ డైరెక్టర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గడల పెద్దల ఆలోచనలతో రూపుదిద్దుకున్న ఈ సమ్మేళనానికి కేవలం స్థానికులే కాకుండా ముంబై, హైదరాబాద్, బెంగుళూరు , చెన్నై వంటి సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన గడల వంశీయులు సైతం తరలివచ్చారు. దాదాపు ఏడు తరాల చరిత్ర కలిగిన గడల వంశం తమ మూలాలను మర్చిపోకుండా, భవిష్యత్ తరాలకు తమ బంధుత్వాలను పరిచయం చేసేలా ఈ వేడుకను నిర్వహించుకున్నారు. వేదికపై మాట్లాడిన వంశ పెద్దలు గడల వంశ మూలాలను, తరతరాల చరిత్రను సభికులకు వివరించారు. పూర్వం సుదూర గ్రామల నుంచి ఖమ్మంలోని కాల్వొడ్డు ప్రాంతానికి వలస వచ్చిన పెద్దలు ఎంతో కష్టపడి, ఐకమత్యంతో కుటుంబాన్ని వృద్ధిలోకి తెచ్చారని గుర్తుచేశారు. గడల ముత్తయ్య, గడల లక్ష్మయ్య, గడల రామలింగయ్య, గడల ఎల్లయ్య, గడల నరసయ్య వంటి పెద్దలు వేసిన బలమైన పునాదుల వల్లే నేడు గడల వంశం ఇంతటి స్థాయికి చేరుకుందని కొనియాడారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలుగా ఒకే ఇంట్లో ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, నేడు కాలక్రమేణా ఉపాధి నిమిత్తం వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ, మళ్లీ అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడానికి ఇలాంటి సమ్మేళనాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. నేటి యువతరం తమ పెద్దలను, రక్తసంబంధీకులను గుర్తుపట్టేందుకు ఈ వేదిక ఒక వారధిలా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ వంశం తరతరాలుగా సమాజ సేవలో ముందుందని గుర్తుచేశారు. 80 ఏళ్ల క్రితమే తమ పూర్వీకులు దేవాలయాల నిర్మాణానికి కృషి చేశారని, ముత్యాలమ్మ గుడి, శివాలయం, శ్రీరామనవమి ఉత్సవ కమిటీలలో గడల వంశీయుల పాత్ర మరువలేనిదని తెలిపారు. ప్రభుత్వ వైద్యుడిగా, ప్రజారోగ్య సంచాలకులుగా (హెల్త్ డైరెక్టర్‌గా) తన వంతు సేవలు అందించానని, అయితే సమాజంలో మార్పు తీసుకురావడానికి, పేద ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేయడానికి రాజకీయ వేదిక ఎంతో అవసరమని భావించి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఈ సువర్ణావకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యావంతులు, సేవాభావం కలిగిన వ్యక్తులు చట్టసభల్లోకి అడుగుపెట్టినప్పుడే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని, ఈ ప్రజా ప్రస్థానంలో తనను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని సభికులను, ప్రజలను ఆత్మీయంగా కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనం వేదికగా గడల శ్రీనివాసరావు మరో కీలక ప్రకటన చేశారు. గడల వంశీయులు, ఆడబిడ్డల కుటుంబాలలో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు 'గడల చారిటబుల్ ట్రస్ట్'ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన తండ్రి గడల రామలింగయ్య జ్ఞాపకార్థం ఇప్పటికే జీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నప్పటికీ, వంశీయుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఈ కొత్త ట్రస్ట్‌ను తీసుకొస్తున్నట్లు చెప్పారు. పేద పిల్లల చదువులు, అత్యవసర వైద్య ఖర్చులు, ఆడబిడ్డల పెళ్లిళ్లు, యువతకు ఉపాధి కల్పనలో ఈ ట్రస్ట్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ట్రస్ట్ కోసం తన వంతుగా తక్షణమే రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఆర్థికంగా స్థితిమంతులైన వంశీయులు కూడా తమ వంతు సహకారం అందించి, కష్టాల్లో ఉన్న కుటుంబ సభ్యులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడిగా షేక్ హుస్సేన్



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుడు, యువ నాయకుడు షేక్ హుస్సేన్ ను ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు. ఖమ్మం జిల్లా ఉద్యమాల్లో కీలకంగా పనిచేసిన హుస్సేన్ మొదటి నుంచి కవిత అనుచరుడుగా కొనసాగుతున్నారు. ఖమ్మం జిల్లాలో కల్వకుంట్ల కవిత కు నమ్మకమైన వ్యక్తిగా ఉన్నారు. హుస్సేన్ స్వస్థలం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామం. జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు ఎన్నో సభలు సమావేశాలు నిర్వహించి సరిహద్దు ప్రాంతమైన ఖమ్మం జిల్లాలో ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యం నింపి తెలంగాణ ఉద్యమాన్ని కీలకంగా ముందుకు తీసుకెళ్లడంలో తన పాత్ర చాలా కీలకమని చెప్పుకోవచ్చు. తనను నమ్మి ఇంత పెద్ద బాధ్యతను తన మీద పెట్టినందుకు కల్వకుంట్ల కవితకి తాను రుణపడి ఉంటానని, ఖమ్మం జిల్లా ప్రజల కష్టసుఖాల్లో తోడుంటానని ప్రజా సమస్యలపై పోరాడుతానని ప్రజలకు అందుబాటులో ఉంటానని హుస్సేన్ తెలిపారు.

## ఆకుల వెంకటేశ్వర్లుకు నివాళులు



**ఖమ్మం, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** దంసలాపురము మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు అకాలమరణం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, ట్రస్ట్ బోర్డర్ కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, నగర కార్యదర్శి బైరిశెట్టి శ్రీనివాసరావు , గుండపనేని నాగేశ్వరరావు, బండారు రామ కృష్ణ శ్రద్ధాంజలి ఘటీంచారు . వారి పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారుడు సుందరయ్య, వారి తమ్ముళ్ళు, కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయుధ పూజ



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్) :** దేవి నవరాత్రుల వేడుకలను పురస్కరించుకుని, కొత్తగూడెం ఖమ్మం పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మేక పోతును చాగంటి వెంకటేశ్వర్లు వదించారు. ?విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఆయుధ పూజ కార్యక్రమంలో సంఘం నాయకులు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ముదిరాజ్ సంఘం నాయకులు పగడాల మల్లేష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నర్సయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, మాట్లాడుతూ.. నవరాత్రులు ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను, ఐశ్వర్యాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలు సమాజంలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అక్కి కోటయ్య, గోల్కొండ అంజయ్య, పర్వత వెంకటేశ్వర్లు, హైస్కూల్ శ్రీనివాస్, మరకల రమేష్, చెన్నబోయిన వెంకటేశ్వర్లు, పోతుల నర్సింహారావు, కనకయ్య, కొత్తగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుడి వెంకన్న, కార్యదర్శి రావుల సంజీవరావు, ముదిరాజ్ సంఘం నాయకులు నాగటి శేషయ్య,శీతల చిన్న లక్ష్మయ్య,మాకనబోయిన నాగేశ్వరరావు,గొడుగు రాము,పర్వత సైదులు,లింగనబోయిన,రాములు,ప్రతానపు రామనాథం, చాగంటి వెంకట నర్సయ్య, పిట్టల పెద్ద తిరుమలు, దంతాల పుల్లయ్య,పర్వత పుల్లయ్య,ముద్రబోయిన అప్పారావు,పర్వత పెద్ద శంకర్, పోతురాజు వెంకటేశ్వర్లు, పగడాల శ్రీను,తోట రవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళనను జయప్రదం చేయండి

### సిపిఐ నాయకులు దండి సురేష్

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో రాజకీయ వివక్షను నిరసిస్తూ గురువారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్ల -లబ్దిదారుల ఎంపికలో రాజకీయ వివక్ష కారణంగా నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. అసలైన పేదలు ఇప్పటికీ ఇండ్లు లేక ఇబ్బందులు పడుతుంటే అధికార పక్షం, అధికారులు పట్టించుకోవడం లేదని సురేష్ తెలిపారు. దీనిని నిరసిస్తూ ఈనెల 22న కలెక్టరేట్ ఎదుట సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్స్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీల -ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించనున్నట్లు సురేష్ తెలిపారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి అండగా వారధి ఫౌండేషన్

### ఆలయానికి 25వేలు విరాళం ఇచ్చిన వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య



**ఖమ్మం, అక్టోబర్ 20(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు ఎఫ్సిఐ గోడౌన్ వద్ద ఉన్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అండగా వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య విజయదశమి పర్వదినం రోజు మంగళవారం 25వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఆలయ అభివృద్ధి కోసం ఈ 25వేల రూపాయల విరాళాన్ని అందించినట్లు వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. గతంలో మున్నేరుకు వచ్చిన వరదల వలన ఆలయం ముంపుకు గురి కావడంతో ఆలయ మరమ్మత్తులకు తమ సంస్థ అండగా నిలుస్తున్నదని తెలిపారు. ఆలయంలో సకల పూజా కార్యక్రమాలు విఘాతం లేకుండా జరగడానికి తమ వారధి ఫౌండేషన్ ద్వారా 25వేల రూపాయలను ఆలయ అర్చకులు మేడూరి రవికుమార్ కు అందజేశామని తెలిపారు. దైవ కార్యంలో తమ వారధి ఫౌండేషన్ తొలి కార్యక్రమంగా భాగస్వాములు అవుతున్నందుకు ఆనందంగా ఉందని తెలియజేశారు. వారధి ఫౌండేషన్ మొదటి సేవా కార్యక్రమాన్ని కలియుగ దైవం అఖిలాండ బ్రహ్మాండ కోటీ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దైవ సంకల్పంతో తాము నిర్వహిస్తున్న సేవా సంస్థ కార్యక్రమాలు దిగ్విజయంగా జరగడానికి దీవెనలు అందించాలని స్వామివారికి మొక్కులు చెల్లించామని తెలిపారు. ఇదేవిధంగా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య తో పాటు వారధి వారధి ఫౌండేషన్ సభ్యులు ఎం సాయి, చిక్కుళ్ల వెంకటేష్,పగిళ్లపల్లి రాజు,నాగరాజు,శివ, ఆలయ అర్చకులు మేడూరి రవికుమార్ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## కూసుమంచి ఎస్ఐ సతీష్‌ను సన్మానించిన గట్టుసింగారం ఉప సర్పంచ్ శీలం జానయ్య



**కూసుమంచి, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** కూసుమంచి పోలీస్ స్టేషన్ లో నూతనంగా జాయిన్ అయిన ఎస్ఐ సతీష్ ను మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ శీలం జానయ్య బుధవారం ఘనంగా సన్మానించినారు, నూతన ఎస్ ఐ సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉపసర్పంచ్ శీలం జానయ్య ఎస్ఐ సతీష్ తో మండలంలో గల పలు విషయాల మీద మాట్లాడినారు, అదేవిధంగా గట్టుసింగారం గ్రామంలో గల సమస్యల గురించి వివరించారు, ఉప సర్పంచ్ గా నా సహాయ సహకారాలు పోలీసు వారికి ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా హామీ ఇచ్చినారు, జానయ్యతో పాటు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బొజ్జ ఉపేందర్, పెరుగు వీరబాబు, ఎస్ కే యాకుబ్, ఎస్ కే సైదా హుసన్ తదితరులు పాల్గొన్నారు.

## కనకం మైసయ్య మరణం తీరని లోటు : టీ డబ్ల్యూ యం ఎఫ్ జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి





**కూసుమంచి, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** కూసుమంచి మండల కేంద్రంలో హఠాత్తుగా మరణించిన కనకం మైసయ్య పార్ధీవ దేహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించినారు బిజెపి జిల్లా నాయకులు గుండ ఉపేందర్ రెడ్డి .వారి హఠాత్తు మరణం తీవ్ర దిగ్రబాంతి కలిగిస్తుంది. మండలంలో యే ఒక్కరికి సమస్య వచ్చినా నేను ఉన్నాను అంటూ ముందుకు వచ్చి సమస్య పరిష్కారం చేసే కనకం మైసయ్య ఇక లేరు అంటే జీర్ణించుకలేక పోవుచున్నాము. వారి హఠాత్తు మరణం కూసుమంచి గ్రామ ప్రజలకే కాకుండా మండల ప్రజలకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్ధించడం జరిగింది. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజ్ వెంకన్న వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, అర్వపల్లి ఉపేందర్, టీడీపీ నాయకులు గోవింద ఎల్లయ్య, వార్త శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీస్ ఉద్దీన్**



కూసుమంచి గ్రామంలో మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు..కనకం మైసయ్య పార్ధీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించినదజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ హాఫీజుద్దీన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కనకం మైసయ్య మృతి తీరని లోటు అని అన్నారు, వీరితోపాటు కూసుమంచి కాంగ్రెస్ నాయకులు. చెన్నా మోహన్, మాదాసు ఉపేందర్. కొండా మహిపాల్, గుండా భూపాల్ రెడ్డి, అంతోటి వెంకన్న. గుండా విజయ్ పాల్ రెడ్డి. తంగెళ్ళ చంద్రయ్య..గుండా లింగారెడ్డి, వెంకట్రాం నాయక్. తదితరులు నివాళులు సమర్పించారు, అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నేడు విత్తన బంతి.. రేపు పచ్చని అడవి..!





- పర్యావరణ పరిరక్షణలో ఇంపాక్ట్ ఫార్మర్స్ క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయం
- ఖమ్మం, మహబూబాబాద్ అటవీ ప్రాంతంలో సుమారు 1,000 సీడ్ బాల్స్ పంపిణీ

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 19 (మనం న్యూస్) :** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా.. పచ్చదనమే ఆశయంగా.. భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలనే సంకల్పంతో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు చేపట్టిన లక్ష విత్తన బంతుల తయారీ, పంపిణీ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫార్మర్స్ క్లబ్‌కు చెందిన బొమ్మగాని నరసింహారావు బృందం విశేష సేవలందించింది. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ఈ బృందం చాటి చెప్పింది. కార్యక్రమంలో భాగంగా కందుకూరి వెంకటేశ్వర్లు, బొమ్మగాని నరసింహారావు, ఇంపాక్ట్ ఫార్మర్స్ క్లబ్ సభ్యులు, వారి మిత్రులు కలిసి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు పరిసర ప్రాంతాల్లోని ఆకేరు సమీప అటవీ ప్రాంతానికి వెళ్లి సుమారు 1,000 సీడ్ బాల్స్‌ను పంపిణీ చేశారు. అటవీ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు, ప్రకృతి సమతుల్యతను కాపాడాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

**కుటుంబ సమేతంగా పర్యావరణ సేవలు..**

ఈ కార్యక్రమంలో మూడు నుంచి నాలుగు కుటుంబాలకు చెందిన సభ్యులు ఉదయాన్నే తమ విలువైన సమయాన్ని కేటాయించి కుటుంబ సమేతంగా పాల్గొనడం విశేషం. అటవీ ప్రాంతాల్లో విత్తన బంతులను చల్లుతూ సామాజిక బాధ్యతను చాటుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు. విత్తన బంతుల ద్వారా మొక్కల పెరుగుదలకు అవకాశం కల్పించడం, అడవుల విస్తరణకు తోడ్పడటం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి లక్ష్యాలతో చేపట్టిన ఈ కార్యక్రమం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

**పచ్చని భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి**

ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత.. పర్యావరణాన్ని పరిరక్షించడం మన భవిష్యత్తుకు భరోసా! అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెరగడంతో పాటు, భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించే దిశగా ముందడుగు పడుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

**సేవా బృందానికి అభినందనలు**

ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న బొమ్మగాని నరసింహారావు, కందుకూరి వెంకటేశ్వర్లు, ఇంపాక్ట్ ఫార్మర్స్ క్లబ్ సభ్యులు, వారి మిత్రులు, కుటుంబ సభ్యులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్, ఐసీఐ తరపున రీజినల్ ప్రెసిడెంట్ ఎం.డి. నవాబ్ పాషా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. "విత్తన బంతి నేడు.. పచ్చని అడవి రేపు!" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# భూమి సాగు ఒకరిది.. దొంగ పట్టా మరొకరిదా?

## హైదర్‌సాయిపేటలో 'పట్టా' మార్పిడి కుట్ర.. బాధితుల కన్నీటి ఆవేదనపై ప్రత్యేక కథనం

**తిరుమలయపాలెం అక్టోబర్ 19 (మనం న్యూస్) :** రెక్కలు ముక్కలు చేసుకుని, మట్టిని నమ్ముకుని బతుకుతున్న అమాయక రైతుల శ్రమను అక్రమంగా దోచుకోవాలనే కుతంత్రాలు నేటి సమాజంలో ఎక్కువవుతున్నాయి. 'భూమిని నమ్ముకున్నోడు చెడిపోడు' అంటారు.. కానీ ఇక్కడ భూమిని సాగు చేసుకుంటున్న అన్నదాతలను, సొంత కుటుంబ సభ్యులే మోసం చేయాలని చూడటం కలకలం రేపుతోంది. అమ్మమ్మ, తాతల కాలం నాటి ఆస్తి పంపకాల్లో తలెత్తిన వివాదం, చివరకు దొంగ పట్టాల మార్పిడి కుట్రగా మారి ఒక కుటుంబాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతున్న వైనంపై ప్రత్యేక కథనం.

**వివాదం వెనుక అసలు కథ ఇదే..**

హైదర్ సాయి పేట పరిధిలో పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిని వారి కుమార్తెలైన గుగ్లోత్ సౌరిభాయ్, గుగ్లోత్ కౌసల్య కుటుంబాల మధ్య వ్యవసాయ భూమిని పంపకాలు చేసి పంచుకున్నారు. ఇక్కడి వరకు అంతా సజావుగానే సాగింది. కానీ, అసలు సమస్య ఎక్కడ వచ్చిందంటే.. క్షేత్రస్థాయిలో



కష్టపడి భూమిని సాగు చేస్తున్నది ఒకరైతే, కాగితాల్లో పట్టాదారుగా మరొకరు ఉన్నారు. ఈ లోపాలను ఆసరాగా చేసుకుని, కుటుంబంలో ఉన్న విభేదాలను వాడుకుంటూ అక్రమాలకు తెరలేపారు. ప్రస్తుతం ఆ భూమిని నమ్ముకుని జీవిస్తున్న కౌసల్య వారసులు.. చట్టబద్ధంగా తమ వాటా భూమికి పట్టా మార్చాలని కోరుతున్నారు. కానీ, దీనిని అడ్డుకుంటూ సౌరిభాయ్, ఆమె కుమారుడు రాంబాబు ఇద్దరు కలిసి ఎలాంటి సమ్మతి (సమ్మతి పత్రాలు) లేకుండా, దొంగతనంగా అట్టి పట్టా భూమిని వేరే వ్యక్తుల పేరట భూమిని మార్చుకొని విక్రయించేందుకు తమ పేరున మార్చుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**అధికారుల గడప తొక్కిన బాధితులు:**

తమ కంటి ముందే తాతల నాటి భూమి అక్రమార్కుల పరం కాబోతుండటంతో, బాధితులు స్థానిక తాసిల్దార్ (వీ=వా), పోలీస్ స్టేషన్ మరియు గ్రామ పంచాయతీ పెద్దలను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుల ఆవేదనపై స్పందించిన మండల రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో వివాదాస్పద భూమిని పరిశీలించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేందుకు ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసినట్లు రెవెన్యూ యంత్రాంగం తెలిపింది.

**బాధితుల డిమాండ్లు:**

ఎన్నో ఏళ్లుగా చెమటోడ్చి సాగు చేసుకుంటున్న భూమిని, అక్రమ మార్గాల్లో లాక్కోవాలని చూసే వ్యక్తులపై రెవెన్యూ, పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. హక్కులు కాపాడాలి: తమ కుటుంబానికి దక్కాల్సిన న్యాయమైన భూమి పట్టాలు తమ పేరుతోనే ఉండేలా చూసి, తమకు రక్షణ కల్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**క్షేత్రస్థాయి విచారణే శరణ్యం:**

ఈ సున్నితమైన భూవివాదంలో కేవలం ఆఫీస్ రికార్డులను మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో అసలు భూమిని సాగు చేస్తోంది ఎవరనే కోణంలో సమగ్ర విచారణ జరిపి, నిజమైన బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని స్థానికులు కూడా ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇట్టి విషయంపై తహసిల్దార్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## ఇందిరమ్మ ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలి



- రేపు కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి
- బచ్చోడులో అఖిలపక్ష పార్టీ నాయకుల పిలుపు
- పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అన్న మాటనుమంత్రి వెనక్కి తీసుకోవాలి
- గ్రామాలలో నిజమైన పేదలను గుర్తించని కాంగ్రెస్ ప్రభుత్వం

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 19 (మనం న్యూస్) :** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిజమైన నిరుపేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో రేపు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. బచ్చోడు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో రాజకీయ పక్షపాతం లేకుండా నిజమైన అర్హులను గుర్తించి ఇళ్లుమంజూరు చేయాలని కోరారు. ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నప్పటికీ, అర్హులైన వారికి న్యాయం జరగకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రభుత్వం పేదలందరికీ న్యాయం చేస్తామని ప్రకటించినప్పుడు, ఆచరణలో కూడా అదే విధంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పార్టీలు, రాజకీయ అనుబంధాలు చూడకుండా గ్రామాల్లో పారదర్శకంగా సర్వే నిర్వహించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనర్హులకు ఇళ్లు కేటాయించినట్లయితే వాటిపై విచారణ జరిపి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరారు. నిరుపేదల ఇళ్ల సమస్యపై ప్రభుత్వం స్పందించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే వరకు అఖిలపక్షాల ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు. అందువల్ల రేపు కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి ప్రజలు, పేదలు, ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అంగిరేకుల నరసయ్య, గొర్రెపాటి రమేష్, తిమ్మిడి హనుమంతరావు, జక్కుల యాదగిరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు నంబర్ గొర్రెపాటి రమణ, నందిపాటి వెంకన్న, ఎన్నబోయిన శ్రీనివాసరావు, అంగిరేకుల రమణ, గొర్రెపాటి లింగయ్య, రామచంద్ర, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు

### దేవతామూర్తుల భారీ ఊరేగింపు
### ఆకట్టుకున్న కోలాట నృత్యాలు

**నేలకొండపల్లి,అక్టోబర్ 21 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం దసరా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక దేవాలయాలలో కొలువుదీరిన దేవతామూర్తులను పురవీధుల గుండా భారీ ఊరేగింపుగా ప్రదర్శించారు. అనంతరం స్థానిక ఎన్ఎస్పీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు యువత వేసిన కోలాట నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. నేలకొండపల్లి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో పట్టణమంతా పండుగ వాతావరణంతో సందడిగా మారింది. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి తూపురాణి మధుసూదనాచార్యులు ఈవో శ్రీకాంత్ గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఉపసర్పంచ్ మద్దినేని మహేష్ పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







### ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చెరువుల్లోకి నీరు
### చింతపల్లి చెరువును పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 21(మనం న్యూస్) :** ఎల్‌నినో ప్రభావంతో తాగునీటికి, వ్యవసాయానికి ఇబ్బందులు తలెత్తకుండా, వలస పక్షులకు నీటి కొరత లేకుండా ఖమ్మం రూరల్ మండల పరిధిలోని చెరువులను నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సూచనల మేరకు పాలేరు రిజర్వాయర్ నుంచి చింతపల్లి చెరువులోకి నీటిని విడుదల చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం చింతపల్లి చెరువును తోట వీరభద్రం పరిశీలించారు. చెరువుల్లో నీటి నిల్వలు పెంచడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలు తీర్చడంతోపాటు రైతులకు, ప్రకృతిపై ఆధారపడే సైబీరియన్ కొంగల వంటి వలస పక్షులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ముందస్తు చర్యలతో నీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ సర్పంచ్ ముత్యం చిన్నకృష్ణారావు, తోట రామకృష్ణ, గునిగంటి రమేష్, గునిగంటి సురేష్, ఇరిగేషన్ లస్కర్ బాబు, కోడె ప్రవీణ్, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరేంపుల బద్రిసాయి పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జన ఊరేగింపులో డీజేలు పెడితే కేసులు నమోదు

### డీజేలను సీజ్ చేస్తాం : ఎస్సై పి. సురేష్

**తిరుమలాయపాలెం అక్టోబర్ 19 (మనం న్యూస్) :** ఈరోజు దుర్గామాత నిమజ్జన ఊరేగింపులో డీజేలు ఏర్పాటు చేయవద్దని తిరుమలాయపాలెం ఎస్సై పి. సురేష్ మండల ప్రజలకు, యువతీ యువకులకు, గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ఊరేగింపులలో డీజేల వల్ల అధిక శబ్ద తీవ్రతతో ప్రజలకు హాని కలిగే అవకాశం ఉన్నందున వాటిని వినియోగించరాదని సూచించారు. పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే దుర్గామాత వేడుకల నిర్వాహక కమిటీ సభ్యులతో పాటు, డీజే యజమానులు, ఆపరేటర్లు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసి, డీజేలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై పి. సురేష్ కోరారు.




## కొక్కిరేణిలో ఘనంగా దుర్గామాత నిమజ్జనం

### సాంస్కృతిక కార్యక్రమాలు, వాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగింపు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 19 (మనం న్యూస్) :** దుర్గామాత నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. అమ్మవారి నిమజ్జనాన్ని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు చప్పుళ్లు, వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగింపు చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాతను అందంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అమ్మవారి దీవెనలు పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గడపగడపకు అమ్మవారి ఆశీస్సులు అందిస్తూ, భక్తులకు దీవెనలు ప్రసాదిస్తూ దుర్గామాత ఊరేగింపు సాగింది. భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాలతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అనంతరం భక్తుల కోలాహలం మధ్య అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. భక్తుల భాగస్వామ్యంతో నిమజ్జన వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్ మాజీ ఉపసర్పంచ్ ఉపేందర్ మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, పుడితేటి రామనాథం గోళ్ళపల్లి దుర్గ భవాని, ఊడుగు పూజిత, వెన్ను పాపారావు, ఎలకొండ వెంకటేష్ , సిరిగద్దె బాబు, దొడ్డి పవన్, మైదం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు



## బచ్చోడులో 60 ఏళ్ల సంప్రదాయానికి కొత్త మలుపు!

### అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా విజయదశమి వేడుకలు
### డీజే పాటలు, బాణసంచా పేలుళ్ల నడుమ ఉత్సాహంగా సంబరాలు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజలు, బాణసంచా పేలుళ్లు, డీజే పాటలతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.



**60 ఏళ్ల సంప్రదాయానికి కొత్త దిశ : అంబేద్కర్ సెంటర్‌లో ఉత్సాహంగా సంబరాలు**

గ్రామంలో గత 60 ఏళ్లుగా కొనసాగుతున్న విజయదశమి వేడుకల నిర్వహణలో ఈసారి మార్పు చోటుచేసుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. గతంలో ఒకే చోట, ఒకే కుటుంబం ఆధిపత్యంలో వేడుకలు జరిగేవని, ఈసారి అందరికీ అందుబాటులో ఉండేలా అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు స్వేచ్ఛగా పాల్గొనే వాతావరణాన్ని కల్పించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. విజయదశమి సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి, బాణసంచా పేల్చారు. డీజే పాటలకు యువత ఉత్సాహంగా సందడి చేయగా, గ్రామస్థులు వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటారు. శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించిన సందర్భాన్ని, దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. సమాజంలో ఐక్యత, సమానత్వం, సోదరభావం పెంపొందించుకోవడానికి పండుగలు దోహదపడతాయని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయదశమి సంబరాలను విజయవంతం చేశారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## వైరాలో ఆధునిక ఫోటో స్టూడియో ప్రారంభం



**వైరా, అక్టోబర్ 21 (మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని సొసైటీ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చెర్రీ ఫోటో స్టూడియోను మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, టీపీసీసీ నాయకుడు కట్ల రంగారావు, సీనియర్ పాత్రికేయులు పారుపల్లి కృష్ణారావు, మేడ ప్రసాద్ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు స్టూడియోలోని ఫొటోగ్రఫీ, డిజిటల్ ప్రింటింగ్ తదితర సదుపాయాలను పరిశీలించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఫొటోగ్రఫీ రంగంలో నూతన సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. చెర్రీ ఫోటో స్టూడియో ద్వారా ప్రజలకు నాణ్యమైన ఫొటోగ్రఫీ సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. వివాహాలు, శుభకార్యాలు, పుట్టినరోజులు, ఇతర వేడుకలకు సంబంధించిన ఫొటోగ్రఫీ, వీడియో సేవలతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, డిజిటల్ ప్రింటింగ్ సేవలు అందించనున్నట్లు తెలిపారు. స్టూడియో నిర్వాహకుడు జి. ప్రశాంత్ మాట్లాడుతూ.. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన ఫొటో, వీడియో సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆదరణతో స్టూడియోను మరింత అభివృద్ధి చేసి మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటయ్య, ఫొటోగ్రఫీ మండల అధ్యక్షుడు బట్ట కృష్ణ, తేలపుట్ట ప్రసన్న, పమ్మి దావీదు, మామిళ్లపల్లి విజయ్, శీలం కృష్ణారెడ్డి, విజయ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, సుడా చైర్మన్‌ను కలిసిన మార్కెట్ యార్డ్ కార్యదర్శి



**వైరా, అక్టోబర్ 21 (మనం న్యూస్):** వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కార్యదర్శి ఈ నరేష్ కుమార్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌ను బుధ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల గంగారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరంశెట్టి సీతారాములుతో కలిసి నూతన కార్యదర్శి వారిని కలిశారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేష్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాలికకు వేధింపులు..

**– యువకుడిపై పోక్సో కేసు**

**కొణిజర్ల, అక్టోబర్ 21 (మనం న్యూస్):** మైనర్ బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో సందేశాలు పంపుతూ ప్రేమ పేరుతో వేధిస్తున్నాడనే ఫిర్యాదుపై యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సూరజ్ తెలిపారు. ఎస్ఐ సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన ఇనిక గోపాలకృష్ణ (24), నర్సింహారావు కుమారుడు, కొణిజర్ల మండలానికి చెందిన మైనర్ బాలికకు గత కొన్ని రోజులుగా ఇన్‌స్టాగ్రామ్‌లో సందేశాలు పంపుతూ ప్రేమ ప్రతిపాదన చేస్తూ కొంత కాలంగా వేధిస్తున్నాడని బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైరాలో నేడు విద్యుత్ కోత

**వైరా, అక్టోబర్ 21 (మనం న్యూస్):** వైరా పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం నేడు విద్యుత్ లైన్ మరమ్మతులు, కొత్త లైన్ ఏర్పాటు పనుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు 11 కేవీ టౌన్-2 ఫీడర్ పరిధిలో మరమ్మతులు చేపట్టనున్నందున శాంతినగర్, ఇంద్ర కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అలాగే ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు: బోడేపూడి ప్రాంతంలో కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు పనుల కారణంగా సంబంధిత కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని వినియోగదారులు గమనించి, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.

# యువత ఆరోగ్యానికి క్రీడలే కీలకం

**– క్రీడలతో మానసిక ఉల్లాసం..**

**– చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**: ఎస్సై రామారావు**




**వైరా, అక్టోబర్ 21 (మనం న్యూస్):** క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని వైరా ఎస్సై పుష్పాల రామారావు, సెపక్ తక్రా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజులపాటు నిర్వహించిన 6 టు 6 క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రదానోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. క్రికెట్ భారతీయులందరూ ఇష్టపడే ఆట అని పేర్కొన్నారు. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడల్లోనూ యువత చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడలతో ఒత్తిడి, ఆందోళన తగ్గడమే కాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్‌లో యువకులంతా కలిసిమెలిసి ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని మణుగూరు జట్టు, రెండో బహుమతిని కాపా రాయల్ జట్టు, మూడో బహుమతిని గణేష్ జట్టు గెలుచుకున్నాయి. మొదటి బహుమతిని వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, రెండో బహుమతిని 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు, మూడో బహుమతిని కాంగ్రెస్ నాయకుడు పెరుగు ప్రసాద్ అందజేశారు. ఆల్‌రౌండర్‌గా ఎంపికైన క్రీడాకారుడికి రెండో వార్డు కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీను బహుమతి అందించారు. పొదిలి హరినాథ్, శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ, పెనుగొండ ఉపేందర్‌రావు, వాంకుడోతు బిక్యా, టోర్నమెంట్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా 'మేమున్నాం'

**– పిల్లల చదువులకు రూ. 22,500 సాయం**

**– తల్లిదండ్రుల అనారోగ్యంతో ఇబ్బందులు**




**వైరా, అక్టోబర్ 21(మనం న్యూస్):** తల్లిదండ్రుల అనారోగ్యం ఆ చిన్నారుల చదువులకు ఆటంకంగా మారుతున్న వేళ వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ 'మేమున్నాం' స్వచ్ఛంద సంస్థ మానవత్వాన్ని చాటుకుంది. స్థానిక ఫోటోగ్రాఫర్ పమ్మి రాజు, రేణుక దంపతులు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి పిల్లలు పమ్మి రుచిత, పమ్మి రామ్ చరణ్ చదువుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన సంస్థ వారికి అండగా నిలిచి, పిల్లల విద్య కోసం రూ. 22,500 ఆర్థిక సాయం అందించి ంది. కుటుంబం కష్టాల్లో ఉన్న సమయంలో పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదనే ఉద్దేశంతో సంస్థ సభ్యులు ముందుకొచ్చా రు. ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి అందజేసి, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారి భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఆ చిన్నారుల్లో చదువుపై ఆశలను సజీవంగా ఉంచేందుకు సంస్థ చేసిన ప్రయత్నం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ఈ సహాయం పిల్లల చదువులకు తోడ్పడటమే కాకుండా, కుటుంబానికి మానసిక ధైర్యాన్ని కూడా అందించనుంది. ఈ కార్యక్రమంలో 'మేమున్నాం' స్వచ్ఛంద సంస్థ సభ్యులు సింగు బద్రి, గంధం వరుణ్ భార్గవ్, రంగా కమల్, కొల్ల సౌజన్య పాల్గొన్నారు.

# వృద్ధులకు పోలీసుల ఆప్యాయత



**వైరా అక్టోబర్ 21 (మనం న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైరా పోలీసులు మానవీయతను చాటుకున్నారు. వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు వైరా ఎస్ఐ పుష్పాల రామారావు పండ్లు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో ఆప్యాయత, ఆదరణ ఎంతో అవసరమని చాటుతూ వృద్ధులతో కొంత సమయం గడిపారు. ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులను ప్రేమగా పలకరించడం, వారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి సర్పంచ్ మేడూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్ - చింతకాని - ముదిగొండ

## కాంగ్రెస్ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం



**మధిర, అక్టోబర్ 21 (మనం న్యూస్):** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు డీ-క్లస్టర్ కేంద్రాన్ని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన పట్టభద్రులు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేందుకు ఎమ్మెల్సీ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదుకు ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డిగ్రీ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తదితర అవసరమైన పత్రాలతో నమోదు కేంద్రానికి రావాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నమోదు కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని, నవంబర్ 6, 2026 ఓటరు నమోదుకు చివరి తేదీ అని తెలిపారు. పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ప్రతి పట్టభద్రుడి భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురం శెట్టి కిషోర్, సర్పంచులు సంపసాల రామకృష్ణ, పగిడిపల్లి శ్రీనివాసరావు, ముప్పా వెంకయ్యబాబు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు సుబ్బారావుపై కత్తితో హత్యాయత్నం

**– కాంగ్రెస్ నాయకుడు సుబ్బారావు పై బిఆర్ఎస్, సిపిఎం నాయకులు హత్యాయత్నం**
**– 7గురి మీద కేసు నమోదు**
**– కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి, కర్నాటి**





**బోనకల్, అక్టోబర్ 21 (మనం న్యూస్):** కాంగ్రెస్ మండల నాయకులు మండల పరిధిలోని చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు పై బి ఆర్ ఎస్, సిపిఎం కార్యకర్తలు కత్తితో హత్యాయత్నం చేశారని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షుడు కర్నాటి రామ కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....... చొప్పకట్లపాలెంలో ఫ్లెక్సీల వివాదంతో ప్రారంభమై చివరకు సుబ్బారావు పై హత్యా ప్రయత్నం వరకు బిఆర్ఎస్, సిపిఎం నాయకులు వెళ్లారని ఆరోపించారు. గ్రామంలో సోమవారం రాత్రి బతుకమ్మ ఊరేగింపు సందర్భంగా ఈ సంఘటన పథకం ప్రకారం జరిగిందని తెలిపారు. పోలీసుల సమక్షంలోనే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకుడు పైనే హత్యాయత్నానికి పాల్పడితే తాము చూస్తూ ఊరుకోవాలా అంటూ వారు హెచ్చరించారు. ఈ విధంగా దాడులు చేస్తుంటే గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణ ఎలా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ఇటువంటి సంఘటనలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతిదాడులకు దిగుతామని వారు హెచ్చరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో గ్రామాలలో ప్రశాంత వాతావరణం కోసం తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కొంతమంది అరాచకవాదులుగా మారి అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో కొంతమంది యువత డ్రగ్స్ అలవాటు పడి ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం ఆధ్వర్యంలో వేరువేరుగా బతుకమ్మ ఊరేగింపులు నిర్వహించారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేసి తిరిగి వస్తుండగా బి ఆర్ఎస్, సిపిఎం పార్టీలకు చెందినవారు అడ్డు తగిలి ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి సుబ్బారావు, తాళ్లూరు రామారావు, కందుల పాపారావు, బోయినపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**7గురి మీద కేసు నమోదు చేసిన పోలీసులు**

బాధితుడి ఫిర్యాదు మేరకు కొండేటి గోపికృష్ణ, జొన్నలగడ్డ లక్ష్మణమూర్తి, ఆది మల్ల ప్రవీణ్, కొనకంచి నాగరాజు, వడ్డే నరేష్, కిలార్ సురేష్, తన్నీరు పుల్లారావులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పంచాయతీ సిబ్బందికి వస్త్రాల పంపిణీ



**చింతకాని, అక్టోబర్ 21(మనం న్యూస్):** దసరా పండగ పురస్కరించుకొని నాగులవంచ గ్రామ పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ జోనల్ కమిటీ నాయకులు ఆలస్యం బసవయ్య తన మనవడు శ్రేయన్స్ కార్తీ పుట్టినరోజు పురస్కరించుకొని నూతన వస్త్రాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, ఉపసర్పంచ్ అంబటి శరత్ కుమార్, వార్డ్ మెంబర్లు గువ్వల వీరదాసు, చెట్టిపోగు నరేష్, గంధం ఇందిరా, అన్నెపోగు రవి, గురజాల జయశంకర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, కాంగ్రెస్ నాయకులు నారగాని శ్రీనివాసరావు, అంబాల వెంకన్న, ఆలస్యం కృష్ణ కాంత్, మల్లెల వెంకన్న, కంభం శేషయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం పుల్లఖండం చంద్రశేఖర్

**– క్యాన్సర్ బాధిత చిన్నారి అభిరామ్‌కు రూ.5,000 ఆర్థిక సహాయం**



**మధిర , అక్టోబర్ 21(మనం న్యూస్):** క్యాన్సర్‌తో పోరాడుతున్న మధిర ఎస్సీ కాలనీ చెందిన పూల కొట్టు దానమ్మ మనమడు చిన్నారి అభిరామ్ కు చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు పుల్లఖ ఒడం శేఖర్. వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, చిన్నారి అభిరామ్ చికిత్సకు తోడ్పాటుగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం. క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధితో పోరాడుతూ, వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత చిన్నారికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన పుల్లకండం శేఖర్ గొప్ప మానవతావాది, తన వంతు సహాయం అందించడమే కాకుండా తనకు తెలిసిన వారి నుండి కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తాను అని భరోసాను ఇచ్చారు. "సంపదలోనే కాదు... సాటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు ఆదుకునే హృదయం లోనే నిజమైన గొప్పతనం ఉంటుందని పలుమార్లు తన సేవా కార్యక్రమాల ద్వారా రుజువు చేశారు."సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయి. ఆప న్నులను ఆదుకుంటూ, బాధిత కుటుంబాలకు అండగా నిలిచే పుల్లఖండం చంద్రశేఖర్ దాతృత్వం ప్రశంసనీయం. ఆర్థిక సహాయానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ శేఖర్ కి, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ క్యాన్సర్ పేషంట్ నాయనమ్మ రెడపంగి దానమ్మ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## వెంకటాపురం రామాలయంలో అన్న ప్రసాదం





**ఎర్రుపాలెం, అక్టోబర్ 21(మనం న్యూస్):** మండలం వెంకటాపురం గ్రామంలోని రామాలయం వద్ద దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు డిసిసిబి డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి సర్పంచ్ తల్లపురెడ్డి నాగిరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిశీలం వెంకట్రామిరెడ్డికర్నాటి సుధాకర్ రెడ్డివెర్రు వెంకటేశ్వరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి.



**ఎర్రుపాలెం, అక్టోబర్ 21 (మనంన్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన గ్రాడ్యుయేటర్లు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలిలని పెద్ద గోపవరం గ్రామ శాఖ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి గోపాల్ రెడ్డి కోరారు. ఫాం -18 ద్వారా 2023 నవంబర్ నాటికి డిగ్రీ,లేదా దానికి సమానమైన డిప్లొమా పూర్తి చేసిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. వచ్చే నెల 6 తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటర్ ఐడి కార్డు,ఆధార్ కార్డు,డిగ్రీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికే ట్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో,మొబైల్ నంబర్ తో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అర్హులైన వారికి విజ్ఞప్తి చేశారు

# కమ్మ కులంలో పేద విద్యార్థులకు తెలంగాణ కమ్మ సమాఖ్య వారి ఆర్థిక సహాయం



**మధిర, అక్టోబర్ 21 (మనం న్యూస్):** చదువు లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కమ్మ విద్యార్థులకు హైదరాబాద్ లోని తెలంగాణ కమ్మ సమాఖ్య వారి ఆధ్వర్యంలో నగదు పురస్కారం అందచేశారు. మధిర మండలం కు చెందిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ కమ్మ సమాఖ్య ప్రతినిధులు తాళ్లూరి జీవన్ కుమార్, మధిర కాకతీయ కమ్మ సంగం నాయకులు బివిఆర్, కరివేద వేంకటేశ్వరావు, గడ్డం రమేష్, గడ్డం శ్రీను, చెరుకూరి నాగార్జున, ఎల్ఎమ్ఎల్ శ్రీను, వాసిరెడ్డి ప్రకాష్ రావు, కర్నాటి కిరణ్ ,కౌన్సిలర్ బోడేపూడి రేవతి తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం



**చింతకాని, అక్టోబర్ 21(మనం న్యూస్):** చింతకాని మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటివెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ ఎక్స్ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కె అబ్దుల్ ,జిల్లా నాయకులు కూరపాటి కిషోర్, నన్నక శ్రీనివాసరావు, సర్పంచులు కిలారి మనోహర్ బాబు, లోయ ఉపేందర్ ,దూసరి నేతాజీ జోనల్ కమిటీ సభ్యులు ,అనుబంధ సంఘాల నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యం రవి, నరసయ్యల కుటుంబాలను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని



**చింతకాని, అక్టోబర్ 21 (మనం న్యూస్):** చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి నరసయ్య తండ్రి ఆలస్యం బసవయ్య అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాలను బుధవారం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు తో కలిసి మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పరామర్శించారు. వారు మాట్లాడుతూ ఆలస్యం అచ్చయ్య శివం పార్టీ బలోపేతానికి ఎంతో చేశారని పార్టీకి ఎంతో నిబద్ధత కార్యకర్తలాగా పనిచేశారని వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు పార్టీ కార్యక్ర మాలలో ముందుండి నడిపించేవాడని కొని ఆడారు ఆయన కుమారుడు ఆలస్యం రవి నరసయ్య తండ్రి అడుగుజాడల్లోని నడుస్తూ పార్టీ కార్యక్రమాలు ఏమి ఉన్నతన దోస్తంబాల మీద వేసుకొని నడిపించే వాళ్ళని పార్టీ నిర్మించిన విధంగా పార్టీని ఎంతో బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అండగాలనిపిస్తూ ఉండేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దేశ బోయిన ఉపేందర్ తోటకూరి వెంకట నరసయ్య కందరమైన కొండలరావు రౌతు అప్పారావు బండి నరేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో శస్త్ర హాస్పటల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల

## - పాల్గొన్న శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ దంపతులు






**సత్తుపల్లి, అక్టోబర్ 21, (మనం న్యూస్):** సత్తుపల్లిలో కాకర్లపల్లి రోడ్డులో శస్త్ర హాస్పటల్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. హాస్పటల్ యాజమాన్యం మరియు ప్రముఖ వైద్యులు వినీత్ కృష్ణ కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి ప్రముఖ వైద్యులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలకు అడ్డూ అదుపూ లేదు

## - బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**బోనకల్లు, అక్టోబర్ 21 (మనం న్యూస్):** అధికారం నెత్తికెక్కిన కాంగ్రెస్ నేతలు అడ్డుఅదుపు లేకుండా దౌర్జన్యాలకు తెగబడుతూ, పండుగ పూట మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా.. తమపైనే అక్రమ కేసులు బనాయించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. బుధవారం టిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల నాయకులు తన్నీరు పుల్లారావు, కొనకంచి నాగరాజు, తన్నీరు కిషోర్ మాట్లాడుతూ...బతుకమ్మ వేడుకలను కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పైశాచిక రాజకీయాలకు, కక్షసాధింపులకు వేదికగా మార్చుకున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సద్దుల బతుకమ్మ చివరి రోజున మహిళలు భక్తితో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తుంటే, కాంగ్రెస్ నాయకులు కావాలనే అడుగడుగునా అడ్డుతగిలారని ఆరోపించారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల వరకు నిమజ్జనం చేసుకోనివ్వకుండా మహిళలను నడిరోడ్డుపై బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని గంటల తరబడి నిలబడేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు చెరువు మార్గంలో భారీ డీజే సౌండ్ బాక్సులను అడ్డంగా పెట్టి రాకపోకలను స్తంభింపజేశారని తెలిపారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు వారించినా కాంగ్రెస్ శ్రేణులు ఏమాత్రం లెక్కచేయలేదన్నారు. గొడవలు జరగకూడదన్న ఉద్దేశంతో పోలీసుల విజ్ఞప్తి మేరకు తాము సంయమనం పాటించి, మహిళలతో కలిసి మరో దారి గుండా వెళ్లి నిమజ్జనం పూర్తి చేసుకున్నామని తెలిపారు. తిరిగి వస్తున్న సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాటలు పెట్టి మహిళలను ఎగతాళి చేస్తూ కవ్వింపు చర్యలకు దిగారని మండిపడ్డారు.? కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్యే జరిగిన వాగ్వివాదం ఘర్షణకు దారితీయగా.. దానికి బీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేకున్నా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై విమర్శలు చేశారంటూ పనిగట్టుకుని లేని వివాదాన్ని సృష్టించారని నాయకులు మండిపడ్డారు. పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులపై బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు చేశారని హత్యా ప్రయత్నం చేశారని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. వారిలో వారు ఒకరికొకరు వ్యవహరించే తీరుతోనే ఘర్షణ జరిగి ఆ పార్టీ నాయకులకు దెబ్బలు తగిలినట్టుగా చిత్రీకరిస్తున్నారు. దీని కారణం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిందలు వేయడం సరికాదన్నారు.?పోలీసులు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేపించడం అధికార దాహానికి నిదర్శనమన్నారు. అధికార అండ చూసుకుని విర్రవీగితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.?ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి వాస్తవాలను, బందోబస్తు పోలీసుల నివేదికలను పరిశీలించి, అక్రమ కేసులను తక్షణమే కొట్టివేయాలని, మహిళలను ఇబ్బందులకు గురిచేసి దౌర్జన్యాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.?ఈ సమావేశంలో నాయకులు కాటేపల్లి శేఖర్, కోటపర్తి రామారావు, బాలబోయిన రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ గిఫ్టులు అందజేసిన సర్పంచ్



**బోనకల్, అక్టోబర్ 21(మనం న్యూస్):** బోనకల్ మండల పరిధిలో గల జానకిపురం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులకు గ్రామ సర్పంచ్ కర్లకుంట సులోచనదావీదు బతుకమ్మ గిఫ్ట్ లు అందజేసి మాట్లాడుతూ మన గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మలు చేసి ఆటపాటలతో ఆధ్యాత్మికను కలిగి ఉండటం సంతోషదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధరీ భూపతిరావు వార్డ్ మెంబర్స్ పంజి రమ్య చిలక శివ కర్లకుంట సాయమ్మ పంజి దేవమణి కర్లకుంట నాగమణి నిర్వాకులు గోగుల తిరుపతిరావు తన్నీరు నరసింహారావు చట్టు కోటేశ్వరరావు వెన్నుబోయిన మురళి ఆళ్ల పుల్లారావు గ్రామస్తులు తోటకూర అనంత రాములు బెజవాడ వెంకటేశ్వర్లు చిలక ఏసురత్నం కోట హనుమంతరావు పంజి రమేష్ షేక్ సైదా, నరేష్ మహిబా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు హుస్సేన్‌కు టీఆర్ఎస్ జిల్లా బాధ్యతలు..

**- ఎంపిక చేసిన చేసిన అధినేత్రి కల్వకుంట్ల కవిత..**

**- తల్లాడ మండలానికి దక్కిన అవకాశం..**



**తల్లాడ, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు, యువ నాయకుడు షేక్ హుస్సేన్ ను ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఎంపిక చేశారు. ఖమ్మం జిల్లా ఉద్యమాల్లో కీలకంగా పనిచేసిన ఆయన మొదటి నుంచి కవిత అనుచరుడుగా కొనసాగుతున్నారు. ఖమ్మం జిల్లాలో కల్వకుంట్ల కవితకు నమ్మకమైన వ్యక్తిగా ఉన్నారు. హుస్సేన్ స్వస్థలం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామం. జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు ఎన్నో సభలు సమావేశాలు నిర్వహించి సరిహద్దు ప్రాంతమైన ఖమ్మం జిల్లాలో ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యం నింపి తెలంగాణ ఉద్యమాన్ని కీలకంగా ముందుకు తీసుకెళ్లడంలో తన పాత్ర చాలా కీలకమని చెప్పుకోవచ్చు. తనను నమ్మి ఇంత పెద్ద బాధ్యతను తన మీద పెట్టినందుకు కల్వకుంట్ల కవితకి తాను రుణపడి ఉంటానని, ఖమ్మం జిల్లా ప్రజల కష్టసుఖాల్లో తోడుంటానని ప్రజా సమస్యలపై పోరాడుతానని ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆయనను కవిత సన్మానించి సత్కరించారు.

**పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా.. హుస్సేన్**

తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు జిల్లా అధ్యక్షులు హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని వెల్లడించారు. పార్టీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# కోటారెడ్డి, శివపార్వతి దంపతులకు ఘన సన్మానం..



**తల్లాడ, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామంలోనీ బొడ్రాయి సెంటర్ వద్ద మాజీ సర్పంచులు శీలం కోటారెడ్డి శివపార్వతి దంపతులు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బతుకమ్మ వేడుకలను ఆటపాటలతో, డీజే నృత్యాలతో మహిళా మణులు ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పూలను పూలతో పూజించే అతి పెద్ద పండుగ బతుకమ్మ అని ఆడపడుచులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శీలం శివపార్వతి, రామానుజవరం సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి, ఉపసర్పంచ్ కోదూరు సత్యనారాయణ ,వార్డు సభ్యులు, గ్రామస్తులు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# టీపీసీసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లును సన్మానించిన జర్నలిస్టులు..



**తల్లాడ, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని కృష్ణాపురం గ్రామానికి నారపోగు వెంకటేశ్వర్లును తల్లాడ జర్నలిస్టులు సన్మానం చేశారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని స్వగ్రామానికి వచ్చిన ఆయనను బుధవారం తల్లాడ జర్నలిస్టులు కలిసి స్వీట్లు తినిపించి శాలు వాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించుకున్నారు. జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొర్ల బాబురావు, కాంపాటి రవి, గొర్ల నరసింహారావు, గొల్లమండల ప్రేమ్ కుమార్ ఉన్నారు.

# బోనాలు ఎత్తుకున్న ఎంపీడీవో గోపిశెట్టి సుస్మిత..



**తల్లాడ, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తల్లాడ పట్టణానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోపిశెట్టి సుస్మిత బుధవారం తల్లాడలో బోనాలు ఎత్తుకొ న్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక కోట మైసమ్మ ఆలయంలో ఆమె బోనాలు సమర్పించారు. ఇంటి వద్ద నుండి తన తల్లిదండ్రులు గోపి శెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులతో కలిసి బోనాలు ఎత్తుకొని ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

మనం జనం కోసం అక్షర యజ్ఞం.



# కల్లూరు

**కల్లూరు మున్సిపాలిటీ - కల్లూరు మండలం - తల్లాడ**



# దగ్గుల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు..

**తల్లాడ, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తల్లాడ పట్టణంలో దగ్గుల శ్రీనివాస రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం బోనాల వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆ కుటుంబ సభ్యులందరూ కలిసి బోనాలు ఎత్తుకొని కోట మైసమ్మ తల్లికి సమర్పించా రు. దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాల్లో భాగంగా దగ్గుల కుటుంబ సభ్యులందరూ ఒక్కటై బోనాలు ఎత్తుకొని కార్యక్రమం నిర్వహించారు. కోట మైసమ్మ ఆలయ చైర్మన్ లగడపాటి నెహ్రూ సహకారంతో దగ్గుల కుటుంబ సభ్యులు ఆలయానికి చేయూతగా అండగా ఉంటూ ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.దగ్గుల నరసింహారెడ్డి, దగ్గుల అప్పిరెడ్డి, దగ్గుల శివారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మహిళలు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉమాదేవి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు..

**- తిలకించిన నారపోగు వెంకటేశ్వర్లు, వీరకృష్ణ.**



**తల్లాడ, అక్టోబర్ 21 (మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు గొల్ల గూడెం గ్రామ పంచాయతీ లో అంబరాన్నంటేలా జరిగాయి. గ్రామ సర్పంచ్ కోదూరి ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల ఆటపాటలు, బతుకమ్మల సందడి మధ్య పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ సంబరాల్లో టి పి సి సి రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు, గ్రామ వీడీసీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంఘ నాయకులు కోదూరి వీర కృష్ణ పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి,మాజీ ఎంపీటీసీ ఇలాసాగరం మణిమ్మ,వీడీసీ చైర్మన్ కోదూరి వీర కృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇస్సపల్లి అశోక్ పాల్గొన్నారు.



# తల్లాడలో పట్టభద్రులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి షఫీ ఉల్లా..

**తల్లాడ, అక్టోబర్ 21 (మనం న్యూస్):** ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తనను గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ షఫీ ఉల్లా బుధవారం తల్లాడలో ప్రచారం నిర్వహించారు. తల్లాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలిసి ఎన్నికల్లో తన ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక వాలీబాలు కోర్టులో ఆయనను ప లువురు క్రీడాకారులు, ముస్లిం మత పెద్దలు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఎమ్మె ల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు కలిసేందుకు తల్లాడకు వచ్చినట్లు వివరించారు. తనను ఆదరించి గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.మాజీ మండల కోఆప్షన్ సభ్యులు షేక్. ఈసూబ్, ఎండి బహదూర్, వల్లా వెంకట్, గుజ్జ వెంకటేశ్వర్లు, సంఘసాని శ్రీను, తోట సంపత్, ఖాజామియా, క్రీడాకారులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి



## రామన్నగూడెంలో అటవీ సిబ్బందిపై గ్రామస్తుల ఆందోళన

### సర్పంచ్ మడకం నాగేశ్వరరావుకు చెందిన నాలుగు ఎకరాల కంది పంట ధ్వంసం చేశారని ఆరోపణ

**అశ్వారావుపేట, అక్టోబర్ 21(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం లో కంది పంట ధ్వంసం ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామ సర్పంచ్ మడకం నాగేశ్వరరావుకు చెందిన పట్టా పొలంలో సాగు చేసిన నాలుగు ఎకరాల కంది పంటను అటవీశాఖ సిబ్బంది ధ్వంసం చేశారని ఆరోపిస్తూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. రామన్నగూడెం టేక్ ప్లాంటేషన్ సమీపంలోని అటవీశాఖ బేస్ క్యాంపు వద్ద గ్రామస్తులు ధర్నా నిర్వహిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. సాగు చేసిన పంట ధ్వంసం కావడంతో రైతుకు నష్టం వాటిల్లిందని, ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.రైతుకు జరిగిన నష్టంపై అధికారులు విచారణ జరిపి, భూమి హక్కులు, పంట సాగుకు సంబంధించిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మాజీ యువజన అధ్యక్షులు సాయిల ఇంటికి తోట లక్ష్మీ ప్రసన్న

**దమ్మపేట, అక్టోబర్ 21(మనం న్యూస్) :** దమ్మపేట మండల మాజీ యువజన అధ్యక్షులు సాయిల నర్సింహారావు నివాసానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న విచ్చేసారు. ఈ సందర్భంగా వారికి కుటుంబ సమేతంగా ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. జిల్లాలో పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సంక్షేమం కోసం వారు నిరంతరం చేస్తున్న కృషి ప్రతి కార్యకర్తకూ ఎంతో స్ఫూర్తిదాయకం.మా ఆహ్వానాన్ని మన్నించి,తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి మా ఇంటికి విచ్చేసినందుకు తోట దేవి ప్రసన్న ,కి సాయిల నర్సింహారావు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్,ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మమార్గంలో నడవడమే విజయదశమి సందేశం

### ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి
### శాంతి, సామరస్యం, ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యం
### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 (మనం న్యూస్):**
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని, సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలు, దుష్ట ఆలోచనలను రూపుమాపి ధర్మబద్ధమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీతో పాటు రామవరం అంబేద్కర్ చమన్ వద్ద సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక జమ్మి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అనంతరం సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రావణాసురుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాణసంచా వెలుగులు, ప్రజల కేరింతల మధ్య సాగిన రావణ వధ కార్యక్రమాన్ని తిలకించేందుకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పండుగ వాతావరణంతో ఆయా ప్రాంతాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విజయదశమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయాన్ని చాటిచెప్పే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. రామాయణంలో రావణాసురుడి దహనం చెడుకు ముగింపు పలికి మంచికి పట్టం కట్టడాన్ని సూచిస్తుందని వివరించారు. అదే స్ఫూర్తితో సమాజంలో ఉన్న వివక్ష, అన్యాయం, అహంకారం, అసమానతలను తొలగించేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



**ప్రజల మధ్య ఐక్యతే అభివృద్ధికి పునాది**

సమాజంలో శాంతి, సామరస్యం నెలకొన్నప్పుడే ప్రజలందరూ ప్రశాంతంగా జీవించగలరని కూనంనేని సాంబశివరావు అన్నారు. కులమతాలు, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో మెలగాలని సూచించారు. ప్రజా సంక్షేమం, కార్మికుల అభ్యున్నతి, ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఐక్యతతోనే ప్రగతి సాధ్యమవుతుందని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ మంచి మార్పునకు కృషి చేయాలని పేర్కొన్నారు. విజయదశమి పర్వదినం కొత్త ఆశలు, నూతన ఆలోచనలు, సానుకూల దృక్పథానికి నాంది కావాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతో పాటు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. పండుగలను సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సింగరేణి గుర్తింపు సంఘం నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి, జె. గట్టయ్యా, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమక్షంలో దసరా వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు.

# కార్మికుల పట్ల సింగరేణి నిర్లక్ష్యం

### – సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ – హెడ్డాఫీస్ ఎదుట సిఐటియు ధర్నా

**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 21(మనం న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం తగదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన లాభాల బోనస్ ను దసరా పండుగ సందర్భంగా 5500 రూపాయలు కార్మికుల ఖాతాలో వేయకుండా పండుగ రోజున పస్తులుంచిన సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి నశించాలని కాంట్రాక్టర్లతో వెంటనే సంప్రదించి కార్మికుల ఖాతాలో బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం హెడ్ ఆఫీస్ వద్ద మెరుపు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రకటించిన దసరా బోనస్ 5500 దసరా పండగ ముందు రోజే వేయాల్సి ఉండగా యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జీఎస్టీ పేరుతో కాంట్రాక్టర్లు నిలిపివేయడం జరిగిందన్నారు. యాజమాన్యం చర్చించినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికుల బ్యాంకులలో ఖాతాలలో చెల్లించకపోవడం వల్ల పండగ రోజు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సింగరేణి చరిత్రలో లాభాల బోనస్ ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా ఇటువంటి దౌర్భాగ్యస్థితికి దిగజారిన సింగరేణి యాజమాన్యం మొండి వైఖరిని అందరూ ఖండించాలని వారన్నారు. కాంట్రాక్టర్లకు లింకు చేస్తూ అనేక ఇబ్బందులు చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జీతాల చెల్లింపులో కూడా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్లకు సరైన సమయంలో ఇవ్వకపోవడం వల్ల కార్మికులకు వేతనాలు కూడా ఆలస్యంగా అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణమైన సింగరేణి యాజమాన్యం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఖాతాల్లో పండగ బోనస్ వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సింగరేణి హెడ్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మాతంగి రాజేష్, నాయకులు ఎన్.రమేష్, ప్రమోద్, శివ, గడల నరసింహారావు, ఎన్ఎస్ రాజు, మహమ్మద్ నసూర్ పాల్గొన్నారు.



# ఐదున్నర దశాబ్దాలుగా అయ్యప్ప స్వామి సేవలో..

- 54 సంవత్సరాలుగా మాలధారణతో స్వామి సేవలో రాంబాబు గురుస్వామి
- లక్షలాది మంది భక్తులకు మాలధారణ.. వేలాది పడిపూజల్లో భక్తిగీతాల ఆలాపన
- కొత్తగూడెం అయ్యప్ప భక్తులకు ఆదర్శంగా నిలిచిన ఆధ్యాత్మిక వ్యక్తిత్వం



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21(మనం న్యూస్):** అయ్యప్ప స్వామిపై అచంచలమైన విశ్వాసం.. గురుస్వామిగా అపారమైన అనుభవం.. భక్తి మార్గంలో తరతరాలకు స్ఫూర్తినిచ్చే సేవాభావం.. ఇవన్నీ కలగలిపిన ఆధ్యాత్మిక వ్యక్తిత్వం అవుటుపల్లి రామలింగేశ్వరరావు అలియాస్ రాంబాబు గురుస్వామి. గత 54 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి మాలధారణతో భక్తిశ్రద్ధలతో స్వామివారి సేవలో కొనసాగుతూ, ఎంతోమంది భక్తులకు అయ్యప్ప దీక్ష పట్ల ఆసక్తిని, భక్తిభావాన్ని పెంపొందించడంలో ఆయన విశేష పాత్ర పోషించారు. కొత్తగూడెం ప్రాంతంలో అయ్యప్ప భక్తి ప్రస్థానానికి తనదైన ముద్ర వేసిన రాంబాబు గురుస్వామి సేవలు భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి.

**54 ఏళ్లుగా అయ్యప్ప స్వామి సేవలోనే జీవితం!**

అయ్యప్ప స్వామి దీక్ష అనేది కేవలం మాలధారణకే పరిమితం కాదు. నియమ నిష్ఠలు, ఆధ్యాత్మిక చింతన, సాత్విక జీవనం, సమానత్వ భావన, సేవాతత్పరతతో కూడిన పవిత్రమైన మార్గం. ఈ మార్గంలో ఐదున్నర దశాబ్దాలకు పైగా కొనసాగడం రాంబాబు గురుస్వామి అచంచలమైన భక్తికి నిదర్శనం. 54 సంవత్సరాలుగా మాలధారణ చేస్తూ, అయ్యప్ప స్వామి ఆరాధనలో తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఎందరో భక్తులకు మార్గదర్శిగా నిలిచారు.

**నగర సంకీర్తనకు కొత్త ఉత్సాహం.. భక్తులకు ఆధ్యాత్మిక ప్రేరణ!**

కొత్తగూడెంలోని బాబు క్యాంప్ రామాలయం నుంచి ముర్రెటి వాగు అయ్యప్ప ఆలయం వరకు రాంబాబు గురుస్వామి ముందుండి నిర్వహించిన అయ్యప్ప నగర సంకీర్తనలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేవి. అయ్యప్ప నామస్మరణతో, భక్తిగీతాల ఆలాపనతో సాగిన ఈ నగర సంకీర్తనలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తేవి. ఎన్నో సంవత్సరాలపాటు ఈ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అయ్యప్ప స్వామి నామాన్ని స్మరిస్తూ భక్తులను ఏకతాటిపైకి తీసుకురావడం, స్వామివారి పట్ల విశ్వాసాన్ని పెంపొందించడం, దీక్షలో ఉన్న భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని అందించడం ఆయన సేవల్లో ప్రధానమైనవి. నగర సంకీర్తనల ద్వారా అయ్యప్ప భక్తి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన విశేష కృషి చేశారు.

**లక్షలాది మంది భక్తులకు మాలధారణ.. వేలాది పడిపూజల్లో భక్తిగీతాల సేవ!**

రాంబాబు గురుస్వామి ఆధ్యాత్మిక ప్రస్థానంలో మాలధారణ కార్యక్రమాలు, పడిపూజలు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి. లక్షలాది మంది భక్తులకు మాలధారణ చేయించి అయ్యప్ప దీక్షా మార్గంలో నడిపించడంలో ఆయన సేవలు అందించారు. వేలాది పడిపూజల సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తిగీతాలను ఆలపిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించారు. ఆయన ఆలపించే అయ్యప్ప భక్తిగీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకునేవి. ఆ పాటలు వింటూ స్వామివారిపై భక్తిని పెంపొందించుకున్నవారు ఎందరో ఉన్నారు. ఆయన గానంతో ప్రేరణ పొంది అయ్యప్ప మాలధారణ చేపట్టిన భక్తులు కూడా ఎంతోమంది ఉన్నారు. భక్తిగీతాలను కేవలం ఆలపించడమే కాకుండా, వాటి ద్వారా అయ్యప్ప స్వామి మహిమను భక్తులకు చేరవేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.

**కొత్తగూడెం గురుస్వాములకు ఆదర్శప్రాయుడు!**

ఒక వ్యక్తి భక్తి మార్గంలో సాగుతూ తన ఆచరణతో ఇతరులకు స్ఫూర్తిగా నిలవడం గొప్ప విషయం. ఆ కోవలోనే రాంబాబు గురుస్వామి తన సుదీర్ఘ ఆధ్యాత్మిక ప్రస్థానంతో కొత్తగూడెం ప్రాంతంలోని అయ్యప్ప భక్తులకు ఆదర్శంగా నిలిచారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని అనేకమంది గురుస్వాములు అయ్యప్ప పూజలు, మాలధారణ కార్యక్రమాలు, పడిపూజలు నిర్వహిస్తూ స్వామివారి సేవలో కొనసాగుతున్నారు. భక్తి, క్రమశిక్షణ, ఆచార వ్యవహారాలు, గురుస్వామిగా బాధ్యతలు నిర్వహించే విధానం వంటి అంశాల్లో ఆయన ప్రస్థానం కొత్తతరానికి స్ఫూర్తినిచ్చేలా ఉంది. అయ్యప్ప స్వామి సేవలో ఎన్నో సంవత్సరాల అనుభవాన్ని సంపాదించుకున్న ఆయన, భక్తుల మధ్య ఆధ్యాత్మిక అనుబంధాన్ని బలోపేతం చేయడంలో తనవంతు కృషి చేశారు.

**భక్తి ప్రస్థానమే ఆయనకు గుర్తింపు!**

కాలం మారుతున్నా.. తరాలు మారుతున్నా.. భక్తి మార్గంలో నిబద్ధతతో సాగిన వ్యక్తుల సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి. 54 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి మాలధారణ చేస్తూ, నగర సంకీర్తనలు, మాలధారణ కార్యక్రమాలు, పడిపూజల్లో తన సేవలను అందించిన రాంబాబు గురుస్వామి ప్రస్థానం కూడా అలాంటిదే. అయ్యప్ప స్వామిపై అచంచల విశ్వాసం, భక్తులకు సేవ చేయాలనే తపన, తన గానంతో స్వామివారి నామాన్ని అందరికీ చేరవేయాలనే సంకల్పం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. కొత్తగూడెం ఆధ్యాత్మిక రంగంలో అయ్యప్ప స్వామి సేవకు తన జీవితంలోని కీలక భాగాన్ని అంకితం చేసిన రాంబాబు గురుస్వామి సేవలు భక్తులకు స్ఫూర్తిదాయకం. అయ్యప్ప స్వామి సేవే జీవిత ధ్యేయంగా.. భక్తి మార్గమే తన ప్రస్థానంగా సాగుతున్న రాంబాబు గురుస్వామి 54 ఏళ్ల ఆధ్యాత్మిక ప్రయాణం కొత్తగూడెం అయ్యప్ప భక్తుల చరిత్రలో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.

మనం



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్

# బస్సు ఢీకొని వ్యక్తి మృతి

## వేపలగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**సుజాతనగర్, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం 23వ డివిజన్ పరిధిలోని వేపలగడ్డ ప్రాంతంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పొలంలో పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తున్న సత్యనారాయణ (45) రోడ్డు యూటర్న్ వద్ద దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన బస్సు ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది.

**కనిపించని వాహనాలు.. ప్రమాదాలకు ప్రధాన కారణమా?**

వేపలగడ్డ ప్రధాన రహదారిపై డివైడర్ల మధ్య పెరిగిన చెట్లు, కొమ్మలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా యూటర్న్లు, రోడ్డు దాటే ప్రాంతాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివైడర్లపై పెరిగిన చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో వాహనదారులు అటుగా వచ్చే వాహనాలను ముందుగానే గుర్తించలేకపోతున్నారని చెబుతున్నారు.

**కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబం**

మృతుడు సత్యనారాయణకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనతో విషాదఛాయలు అలుముకున్నాయి.

**ప్రమాదాలు జరుగుతున్నా చర్యలేవీ?**

సుజాతనగర్ ప్రధాన రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టడం లేదని స్థానికులు అంటున్నారు. డివైడర్లపై పెరిగిన చెట్ల కొమ్మలను వెంటనే తొలగించడం, యూటర్న్ ప్రాంతాల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సుజాతనగర్ ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**ఉదయ్ కుమార్ సస్పెన్షన్కు రాష్ట్ర కమిటీకి తీర్మానం**
**భద్రాచలం ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సభ్యులను బాధ్యతల నుంచి తప్పించాలని నిర్ణయం**
**అక్రిడిటేషన్లు, ఇంటి స్థలాల సాధనకు పోరాటం**
**జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం**

**కొత్తగూడెం, టౌన్, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, యూనియన్ క్రమశిక్షణ, సంఘ ఐక్యతే ప్రధాన లక్ష్యంగా టియుడబ్ల్యూజె(ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. కొత్తగూడెం ప్రెస్ క్లబ్లో బుధవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. యూనియన్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ సభ్యత్వంపై సమీక్షించి, ఆయనను సస్పెండ్ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం సమావేశంలో ప్రధాన అంశంగా నిలిచింది. అలాగే భద్రాచలం ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ సభ్యులను విచారణ పూర్తయ్యే వరకు బాధ్యతల నుంచి తాత్కాలికంగా తప్పించాలని రాష్ట్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు.

**భద్రాచలం ఘటనపై తీవ్ర విచారం**

ఇటీవల భద్రాచలంలో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా కార్యవర్గ సమావేశం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య ఘటనకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ సభ్యులను విచారణ పూర్తయ్యే వరకు తాత్కాలికంగా వారి బాధ్యతల నుంచి పక్కన పెట్టాలని రాష్ట్ర కమిటీని కోరుతూ తీర్మానం చేసినట్లు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నవీన్ వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని, యూనియన్ నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరినట్లు తెలిపారు. అదే సమయంలో మృతుడి కుటుంబానికి సమావేశం ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఘటనపై సంబంధిత విచారణ పూర్తయి వాస్తవాలు వెలుగులోకి రావాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.

**అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు కల్పించాలి**

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం కోరారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలోనూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇంటి స్థలాలు లభించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే యూనియన్ ప్రధాన లక్ష్యమని, హక్కుల సాధనలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.



**క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని నేషనల్ కౌన్సిల్ సభ్యుడు బీవీ రమణారెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సంఘ ప్రయోజనాలు, జర్నలిస్టుల ఐక్యతకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యూనియన్ ప్రతిష్ఠను కాపాడుకోవడం ప్రతి సభ్యుడి బాధ్యత అని, సంఘ ఐక్యతకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అందరూ సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ అత్యవసర సమావేశంలో మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు దుద్దుకూరి రామారావు, జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గిరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ బాధ్యులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం



## అమ్మ వారి దివ్య ఆశీస్సులు ప్రజలపై ఉండాలి : కార్పొరేటర్ గుర్రం

### – పాత పాల్వంచలో వైభవంగా మహా అన్నదానం

**పాల్వంచ, అక్టోబర్ 21(మనం న్యూస్):** పాత పాల్వంచ ఆంజనేయ స్వామి గుడి అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ పవిత్ర సత్కార్యానికి 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు (జీవీఆర్ ) ముఖ్య అతిదిగా హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించి సేవలో తరించారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా యాట బజార్ ప్రాంతానికి చెందిన పలువురు స్థానికులు, యువకులు కార్పొరేటర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడానికి ఆర్థికంగా, శారీరకంగా తమ వంతు సహకారం అందించిన నిర్వాహకులు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## సామాజిక సేవలో కేటీపీఎస్ ఏడవ దశ సేవా సమితి

### – పేద విద్యార్థికి ఆర్థిక చేయూత

**పాల్వంచ, అక్టోబర్ 21(మనం న్యూస్):** కేటీపీఎస్ ఏడవ దశ సేవా సమితి ఆధ్వర్యంలో గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవా సమితి తరఫున తల్లిదండ్రులు లేని ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థి రాపణ మహేష్ కు వైద్య విద్య ఫీజు నిమిత్తం రూ 1 లక్షా 55వేల (ఒక లక్షా యాభై ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయంగా అందించారు. చీఫ్ ఇంజనీర్ శివరామ్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని విద్యార్థికి అందజేశారు. సేవా కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులందరికీ కేటీపీఎస్ ఏడవ దశ సేవా సమితి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు, ఎస్ఈ విజయ్ కిరణ్, జనరల్ సెక్రటరీ గిరిధర్, ఎస్ ఈలు రాజ్ కుమార్, గడ్డం శ్రీనివాస్, యుగపతి, పలువురు ఇంజనీర్లు, పాల్గొన్నారు. అనాథ విద్యార్థి వైద్య విద్యకు అండగా నిలవడం గర్వకారణమని సమితి సభ్యులు పేర్కొన్నారు. చిన్న సహాయం ఒక విద్యార్థి భవిష్యత్తుకు గొప్ప భరోసాగా నిలుస్తుంది. సేవా కార్యక్రమాలు ఇలాగే నిరంతరం కొనసాగాలని, మరెందరో అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ సేవా సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.



## శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు

### – పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో శోభాయాత్ర
### – పాల్గొన్న కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి

**పాల్వంచ, అక్టోబర్ 21(మనం న్యూస్):** పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం మైసమ్మతల్లి దేవాలయంలో పూజారులు పురాణం పవన్ శాస్త్రి, సత్యనారాయణ ల ఆధ్వర్యంలో ఉద్వాసన పూజలు నిర్వహించారు. అనంతరం పాత పాల్వంచ పురవీధులలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భద్రాచలంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

**శోభాయాత్రలో నృత్యాలు చేసిన కొత్వాల దంపతులు**

పాత పాల్వంచలో జరిగిన శోభాయాత్రలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభాయాత్రలో కొత్వాల దంపతులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్,



రౌతు మల్లేష్, కరుకుల సతీష్, కొండపల్లి నాగరాజు, మణికంఠ, వెలివేటి సుబ్రహ్మణ్యం, అగ్నిమండలం భాస్కర్, బర్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలి రావాలి

### బీఆర్ఎస్ శ్రేణులకు గాయత్రి రవి పిలుపు



**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** నిరుపేదలకు ఇండ్లు కేటాయించే విషయంలో అధికార పార్టీ వ్యవహరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇందుకు నిరసనగా వామపక్షాలతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ వద్ద గురువారం ఉదయం తలపెట్టిన ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఖమ్మం తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టేందుకు వామపక్షాలు కలిసి రావడం అభినందనీయమన్నారు. ఇండ్ల మంజూరు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 33 రద్దు గురించి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో మాట్లాడి న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ జీవో ద్వారా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తూ, వాటిని మొత్తంగా కాంగ్రెస్ నాయకులతో నింపారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లోకి వలస పోకుండా ఉండేందుకే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా కనిపిస్తున్నదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో డబుల్ బెడ్ రూం ఇండ్లను గొప్పగా నిర్మించి రాజకీయాలకు అతీతంగా లాటరీ పద్ధతిలో కేటాయించి అర్హులైన ఏ ఒక్కరి కూడా అన్యాయం జరుగకుండా చేశారని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఇప్పటి పాలకులు లాటరీ పద్ధతికి స్వస్తి పలికి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో అసలైన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా విఫలం కావడంతో దిక్కుతోచని స్థితిలో బీఆర్ఎస్ బాటపట్టేందుకు సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పాలకులు పోలీసుల చేత బెదిరిస్తున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన కొనసాగుతున్నదని, జిల్లాలోని పేదలకు మేలు చేయడంలో ముగ్గురు మంత్రులు పూర్తిగా విఫలం చెందారని ఆయన విమర్శించారు. ఇండ్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగకుండా, కాంగ్రెస్ వారితో నింపిన ఇందిరమ్మ కమిటీల రద్దు కోసం ఖమ్మం కలెక్టరేట్ వద్ద గురువారం ఉదయం నిర్వహించే ధర్నాకు గులాబీ జెండాలు చేతబూని పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పగడాల నాగరాజు, బెల్లం వేణు,ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు విద్యార్థినులు సర్వం సిద్ధంగా ఉండాలి

### ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి
### – టీజీ ఎస్ డబ్ల్యూ (మహిళ) గురుకుల డిగ్రీ కళాశాలలో సమీక్షా సమావేశం

**పాల్వంచ, అక్టోబర్ 21(మనం న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల, కొత్తగూడెంలో కళాశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థినుల విద్యా ప్రగతి, ఆరోగ్య పరిస్థితి మరియు పరీక్షల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాల పునఃప్రారంభ తేదీ 22 గురించి చర్చించారు. రాబోయే ప్రాక్టికల్, ఇంటర్నల్, ప్రీ-ఫైనల్ పరీక్షలకు విద్యార్థినులు సమర్థవంతంగా సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు, రికార్డు వర్క్ ఎంతవరకు పూర్తయిందో సమీక్షించారు. విద్యార్థినులు కళాశాలకు అవసరమైన వస్తువులను మాత్రమే తీసుకురావాలని, అనవసరమైన వస్తువులను తీసుకురావద్దని సూచించారు. అలాగే కళాశాలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర ముఖ్యమైన పత్రాలను గేట్ పాస్, బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. విద్యార్థినులు క్రమశిక్షణతో మెలుగుతూ.. విద్యా విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఝాన్సీ రాణి, వైస్ ప్రిన్సిపాల్ జ్వలిత, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్మనీ ఉచిత జర్మన్ భాషా శిక్షణకు ఓరియంటేషన్

### జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆధ్వర్యంలో జర్మనీ దేశంలో ఉపాధి అవకాశాలకు అవసరమైన ఉచిత జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మనీ దేశంలో ఉపాధి అవకాశాలపై ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరై, శిక్షణ వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 23 న (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు టిటిడిసి కవిరాజ్ నగర్, జలాంజనేయస్వామి స్వామి దేవాలయం పక్కన, వైరా రోడ్, ఖమ్మం నందు హాజరుకావాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నెం. 6305157085 లో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## ఏజెన్సీలో వసుధ సేవలు మరువలేనివి

**- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, అక్టోబర్ 21( మనం న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలకు విద్యా వైద్య విభాగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేని అని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు.భద్రాచలంకు చెందిన జి భద్రకాళి అనే మహిళ క్యాన్సర్ తో బాధపడుతుండడంతో ఆమె వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ రూ. పదివేల ఆర్థిక సహాయం అందించింది. ఈ మొత్తాన్ని భద్రకాళి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చెప్పిన అందజేశారు. భద్రకాళి వైద్యచికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని ఆమె కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు రూ 10,000 ఆర్థిక సహాయం అందించాలని వసుధ



ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు సూచించారు. ఈ క్రమంలో ఆమె కుటుంబ సభ్యులకు రూ పదివేలకు సంబంధించిన చెక్కును అందజేశారు.వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యలపై పట్టింపులేని ఐటీడీఏ

**- 10వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**

**- ఐటీడీఏ ఎదుట ప్రభుత్వ భూమి ఆక్రమణలపై విచారణ చేపట్టాలి: సొందె వీరయ్య**



**భద్రాచలం, అక్టోబర్ 21 (మనం న్యూస్):** ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించడంలో భద్రాచలం ఐటీడీఏ యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందె వీరయ్య మండిపడ్డారు. ఐటీడీఏ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా సొందె వీరయ్య మాట్లాడుతూ గత పది రోజులుగా ఆదివాసీలు శాంతియుతంగా నిరసన తెలుపుతూ తమ భూ సమస్యలపై వినతిపత్రాలు (మెమోరాండం) సమర్పిస్తున్నా, అధికారులకు ఏమాత్రం పట్టనట్లుగా 'మాకు సంబంధం లేదు' అనే ధోరణిలో వ్యవహరించడం శోచనీయమన్నారు. ఐటీడీఏ ఎదురుగా సర్వే నెంబర్ 83లో గతంలో హెలిప్యాడ్ కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి ప్రస్తుతం గిరిజనేతరుల ఆక్రమణలో ఉందని, దీనిపై విచారణ జరిపించాలని కోరినా ఐటీడీఏ పీవో నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు.ఆదివాసీ ఉద్యమాలను, వారి రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవించని వ్యక్తి భద్రాచలం ఐటీడీఏ పీవోగా కొనసాగడం ఏజెన్సీ ప్రజల దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఆదివాసీ సంఘాలు ఉద్యమిస్తుంటే, ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.10వ రోజు దీక్షా శిబిరంలో ఆదివాసీ నాయకులు పాయం సత్యనారాయణ, పూణెం సాయిదొర, కల్లూరు కిషోర్, కల్లూరి సమ్మయ్య, శ్యామల రాజబాబు, పూణెం నాగేశ్వరరావు, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, కుంజ లక్ష్మయ్య, పసుపులేటి శ్రీను, ముక్తి జనార్దన్ రావు, గట్టుపల్లి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం 10 సీలింగ్ ఫ్యాన్ల వితరణ

**భద్రాచలం, అక్టోబర్ 21( మనం న్యూస్ ):**దేశ విదేశాల నుండి, ఇతర జిల్లాల నుండి భద్రాచలం సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో పది సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేసినట్లు జీవన్ హాస్పిటల్, కోశల హోటల్ అధినేత, విశ్రాంత టీఎన్జీవో ప్రెసిడెంట్ చల్లగుల్ల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ జంగయ్యకు ఈ ఫ్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా చల్లగుల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, ప్రయాణికులు రాత్రి వేళల్లో బస్టాండ్‌లోనే వేచి ఉంటారని, వారికి దోమల బాధ లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించేందుకే ఫ్యాన్లు అందించినట్లు చెప్పారు.డిపో మేనేజర్ జంగయ్య మాట్లాడుతూ.. బస్టాండ్‌లోని కొన్ని ఫ్యాన్లు మరమ్మతులకు గురై ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 10 ఫ్యాన్లు వితరణగా ఇచ్చారని



పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, స్టేషన్ మేనేజర్ ఎం.వీరవెంకన్న, ఆన్ డ్యూటీ కంట్రోలర్ మీసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా వారి స్వర్ణ సింహాసనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులు

**భద్రాచలం ,అక్టోబర్ 21( మనం న్యూస్ ):**జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా వారి మందిరంలో మంగళవారం విజయదశమి పర్వదినం రోజున బాబా వారికి స్వర్ణ సింహాసనం అలంకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. భద్రాచలం రామాలయం తో పాటు సాయిబాబా ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ వారిని శాలువాతో సత్కరించారు అర్చకులు శ్రీరామ్ శర్మ వారి పేరున గోత్రనామాలతో అర్చన జరిపి తీర్థప్రసాదాలు అందించారు.పట్టణ డిఎస్పి అరుణ్ కుమార్, సీఐ సట్ల రాజు, పంచాయతీ సర్పంచ్ పూణెం కృష్ణ, మూడవ వార్డు మెంబర్ బొంత రమణ విచ్చేశారు. వీరిని కూడా చైర్మన్ ఆదినారాయణ శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరూ స్వర్ణ సింహాసనం



అలంకరణలో బాబా వారిని దర్శించుకుని పరవశలయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, గౌరవ అధ్యక్షులు కురిచేటి శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మందరపు లక్ష్మీ నాగరాజు, సభ్యులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, చారుగుళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి నవరాత్రి అన్నదాన కార్యక్రమం

**భద్రాచలం, అక్టోబర్ 21( మనం న్యూస్):**



భద్రాచలంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి దసరా నవరాత్రుల పవిత్ర సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేసి అమ్మవారి సేవలో భాగస్వాములయ్యారు.ఈ అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణకుమారి దంపతులు వ్యవహరించారు. నవరాత్రుల పవిత్ర సమయంలో అన్నదానం నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని, ఆధ్యాత్మికతను, మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు విచ్చేసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రాజు, కొడాలా శ్రీనివాస్, భాస్కరరావు , చంటి, గిరి, రాంబాబు, వెంకటేశ్వరరావు . పొట్ల వెంకటరమణ.అన్నెం రామిరెడ్డి, రాచమల్ల రాము బండారు సుధాకర్ రావు.తుమ్మల రాణి. కట్టా కళ్యాణి.తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దుమ్ముగూడెం అక్టోబర్ 20 (మనం న్యూస్):**

పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 21 సంవత్సర సంవత్సరములు తర్వాత పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు బాబురావు సత్యనారాయణ, బయాలజీ, మంగీలాల్, పి ఈ టి హరి.ఈశ్వర్ . విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు తాము చదువుకునే రోజులలో విషయాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. పలువురు విద్యార్థులు ఉద్యోగులుగాను పలువురు వ్యాపారస్తులుగాను తదితర రంగాలలో స్థిరపడగా చదువు చెప్పిన గురువులు మా జీవిత మార్గ నిర్దేసులని ఈ సందర్భంగా గురువులను



కొనియాడారు.

మనం



చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

# వైభవంగా అమ్మవారి ఊరేగింపు

- కోలాటాలు, కొమ్ము నృత్యాలతో భక్తుల కోలాహలం
- తాలిపేరు నదిలో విగ్రహాల నిమజ్జనం







వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలను తాలిపేరు నదిలో నిమజ్జనం చేసారు.

**చర్ల, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** శ్రీదేవీ శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూలందుకున్న అమ్మవార్ల ఊరేగింపు బుదవారం వైభవంగా జరిగింది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ ఆలయం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు లారీ ఓనర్స్ అసోసియేషన్, సాలె బజార్, అంబేద్కర్ సెంటర్, ఉమారామ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉంచి పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటం నృత్యాలు, భక్తి భజనలు, ఆదివాసీల సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. భవాణీ మాల దరించిన మహిళలు, యువకులు అమ్మవారి నామస్మరణ చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. దారి పొడవునా భక్తులు అమ్మవారికి హారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.





# కరువు మండలాలుగా ప్రకటించాలి

- సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు ఏజెన్సీకి భూములకు ఇవ్వాలి
- నేడు చర్లలో జరుగు జనరల్ బాడీని జయప్రదం చేయండి
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్

**చర్ల, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** తక్కువ వర్షపాతం నమోదు కాకపోవడంతో పనులు లేక వ్యవసాయ కూలీలు, పంటలు పండని పరిస్థితి ఉన్నందున ఏజెన్సీలోని చర్ల, దుమ్ముగూడెం మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, సీతారామ ప్రాజెక్టు సాగునీరు ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ డిమాండ్ చేసారు. ఈ విషయమై పార్టీ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో నేడు జరుగనున్న జనరల్ బాడీని జయప్రదం చేయాలని సతీష్ పిలుపు నిచ్చారు. బుదవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ మండలాలైన చర్ల, దుమ్ముగూడెం ప్రాంతంలో 1/70 చట్టం అమలు కాకుండా చేస్తున్నారని, ఆదివాసుల సాగులో ఉన్న భూములను ఆక్రమించుకొని అటవీ సిబ్బంది భయభ్రాంతులకు గురిచేసి అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అటవీ అధికారుల దాడులను, అక్రమ కేసులను నిలిపివేయాలని, జిల్లా నుండి వెళ్తున్న గోదావరి సాగునీటిని జిల్లాకు ఇవ్వకుండా బయట ప్రాంతాలకు ఇవ్వడాన్ని వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.



నీటి నిబంధనల ప్రకారం మొదట భద్రాద్రి జిల్లాకు ఇచ్చిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు సాగునీటిని ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాపితంగా వర్షాభావ పరిస్దితులు నెలకొన్నందున భద్రాద్రి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలన్నారు. నేడు జరిగే సభకు ప్రధాన వక్తలుగా సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు హాజరుకానున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సంతపురి సురేష్, దుమ్ముగూడెం మండల కార్యదర్శి జోగారావు, నాయకులు మట్ట నరసింహారావు, చిలకమ్మ పాల్గొన్నారు.

# ఆదివాసీల భూ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న ఐటీడీఏ పీవో



**చర్ల, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** ఆదివాసీల భూ సమస్యలపై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అదికారి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ ఆరోపించారు. మండలంలోని ఆర్ కొత్తగూడెం పంచాయతీ పరిదిలోని సున్నం గుంపు గ్రామములో గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాయం సత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలం ఐటీడీఏ పీవోలుగా గతంలో ఎంతో మంది పని చేశారని, వారు జిఎస్పి కన్వీనర్ సొందే వీరయ్య బృందం ఆదివాసీల సమస్యలను తీసుకువెళ్లగా తక్షణమే పరిష్కారానికి సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా సమస్యను తీసుకెళ్ళి పరిష్కార మార్గానికి చొరవ చూపేవారని గుర్తు చేశారు. మండలంలోని కుదునూరు పంచాయతీ పరిధిలో గల పోడు భూమి సమస్య ఇప్పటికీ జటిలం గానే ఉన్నదని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతాలలో అటవీ హక్కుల చట్టం ఆదివాసీలకు ఉపయోగంగా లేదనేది వాస్తవమని అన్నారు. ఇక్కడి భూ సమస్ను పరిశీలిస్తే 2008 సంవత్సరం నుండి ఇప్పటివరకు సుమారు18 సంవత్సరాలుగా ఆదివాసీలు పోడు కొట్టిన భూసమస్య ను ఐటీడీఏ అధికారులు పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆదివాసీల పోడు వ్యవసాయంను చేయ నివ్వకుండా కొంతమంది గిరిజనే తరులు గొడవలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తూ అరాచకం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యపై ఎన్నోసార్లు ఐటిడిఏ అధికారులకు, సబ్ కలెక్టర్, డివిజనల్ ఫారెస్ట్ అధికారికి సమస్యపై మెమోరాండాలు ఇచ్చినా ఎటువంటి పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా భద్రాచలం ఐటీడీఏ ధర్నాచౌక్ లో జిఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నప్పటికీ ఐటిడిఏ అధికారులకు చీమ కుట్టినట్లుగా లేదని విమర్శించారు. పివో ఇప్పటికయినా ఆదివాసీల భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తాటి నరసింహారావు, తెల్లం నాగులు, సోయం లక్ష్మి, తాటి సీతమ్మ పాల్గొన్నారు.

# ఆదివాసీ గ్రామంలో విజయదశమి వేడుకలు

- ధర్మ పరిరక్షణ, సనాతన ధర్మం కోసం కృషి చేద్దాం
- శివ నాగస్వామి పిలుపు



**చర్ల, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** మండలంలోని ఆదివాసీ గ్రామం బక్కచింతలపాడులో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలోని చిన్న అరుణాచలం ఆలయ వ్యవస్థాపకులు శివ నాగస్వామి గ్రామస్తులతో ఆత్మీయంగా ముచ్చటించి, స్వీట్లు, పండ్లను పంపిణీ చేసి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ విశిష్టతను, సనాతన సంప్రదాయాల గొప్పతనాన్ని గ్రామస్తులకు వివరించారు. హిందూ ధర్మం మన సంస్కృతికి మూలమని, ఆచార సంప్రదాయాలు మన వారసత్వానికి ప్రతీకలన్నారు. భావితరాలకు ధర్మం గొప్పతనాన్ని తెలియజేస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని శివ నాగ స్వామి సందేశమిచ్చారు. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ కుమార్, బాలకృష్ణ, కనుబుద్ధి దేవా నరేష్, మహేష్, రమాదేవి, లలిత, చిరంజీవి, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## టిప్పర్ డ్రైవర్లు, క్లీనర్లకు యూనిఫాంల పంపిణీ

**– కార్మికులకు యూనిఫాంలు అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**టేకులపల్లి,అక్టోబర్ 21(మనం న్యూస్):** ఇల్లందు డివిజన్ టిప్పర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టిప్పర్ లారీ డ్రైవర్లు, క్లీనర్లకు బుధవారం యూనిఫాంలు పంపిణీ చేశారు. టేకులపల్లిలోని అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై కార్మికులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లు,క్లీనర్లు నిత్యం రహదారులపై విధులు నిర్వహిస్తూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కార్మికుల అవసరాలను గుర్తించి వారికి యూనిఫాంలు పంపిణీ చేయడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్,టిప్పర్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు, చిట్టిబాబు,ప్రధాన కార్యదర్శి అరవ వెంకట్,టేకులపల్లి ఎస్సై తిరుపతి, బోడ మంగీలాల్, డ్రైవర్ యూనియన్ నాయకులు పాయం వెంకన్న,యాకూబ్ షావలి పాల్గొన్నారు.

## ఎర్రాయిగూడెం స్టేజ్ వద్ద రోడ్డు ప్రమాదం..

**– బైకులు ఢీకొని వ్యక్తి మృతి – మరొకరికి తీవ్ర గాయాలు...**



**టేకులపల్లి,అక్టోబర్ 21(మనం న్యూస్):** రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఎర్రాయిగూడెం గ్రామానికి చెందిన వర్స వీరస్వామి (40) మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి మృతుడి భార్య సారక్క ఫిర్యాదు మేరకు బుధవారం బోడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. బోడు ఎస్ఐ రాజమౌళి తెలిపిన వివరాల ప్రకారం ఎర్రాయిగూడెం గ్రామానికి చెందిన వర్సా వీరస్వామి మంగళవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో టేకులపల్లి వైపు నుంచి తన స్వగ్రామమైన ఎర్రాయిగూడెంకు బైక్‌పై వెళు తున్నాడు. ఈ క్రమంలో ఎర్రాయిగూడెం స్టేజ్ వద్దకు చేరుకోగానే బోడు గ్రామం వైపు నుంచి ఎదురుగా బైక్‌పై వస్తున్న మోదుగులగూడెం గ్రామానికి చెందిన రాజేష్ అతి వేగంగా వచ్చి వీరస్వామి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే వీరస్వామి మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య సారక్క ఫిర్యాదు చేయడంతో బోడు ఎస్సై రాజమౌళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఇల్లందు వైబ్స్, ఇల్లందు మీమ్స్ అడ్మిన్లకు బెస్ట్ ఇన్ఫ్లుయెన్సర్స్ అవార్డులు



**ఇల్లందు, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ చరిత్ర, సంస్కృతి, ఆహార ప్రత్యేకతలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు పరిచయం చేస్తూ, పట్టణానికి మంచి గుర్తింపు తీసుకువస్తున్న ఇల్లందు వెబ్స్, అడ్మిన్ సెనిగరపు సుజిత్‌కుమార్, ఇల్లందు మీమ్స్, అడ్మిన్. ఎండి. షరీఫుద్దీన్‌లకు,బెస్ట్,ఇన్ఫ్లుయె న్సర్స్,అవార్డులులభిం చాయి. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, చేతుల మీదుగా వారు ఈ అవార్డులను అందుకున్నారు. సోషల్ మీడియా ద్వారా ఇల్లందు పట్టణ విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, ఇల్లందు చరిత్ర, స్థానిక ఆహార సంస్కృతి, పట్టణంలోని విశేషాలను రీల్స్, వీడియోల రూపంలో ప్రజలకు చేరవేస్తూ ఈ రెండు పేజీలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. అలాగే, ప్రజలకు అవసరమైన సమయంలో తమ వంతు సహకారం అందిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. స్థానిక ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, పట్టణ ప్రత్యేకతలను డిజిటల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత పాత్రకు ఈ గుర్తింపు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అవార్డులు ఇల్లందు పట్టణానికి, స్థానిక సోషల్ మీడియా క్రియేటర్లకు గర్వకారణమని సంబంధిత వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## పూర్వవైభవాన్ని తలపించేలా ఇల్లందు ఫారెస్ట్ గ్రౌండ్లో దసరా ఉత్సవాలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,**

**– తండోపతండాలుగా విచ్చేసిన భక్తజనం రాత్రి 12 గంటల వరకు ప్రాంగణానికి వస్తునే ఉన్న భక్తజన సందోహం**









**ఇల్లెందు, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు ఫారెస్ట్ గ్రౌండ్ లో మంగళ వారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సందీప్ నా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణసంస్థ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతోఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఇల్లందునియోజకవర్గప్రజ లందరికీదసరాశుభాకాంక్షలుతెలిపారు. ఇల్లెందులో దసరా ఉత్సవాల వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోరంకనుకయ్య ,నుఅభినందించా రు. దసరా ఉత్సవాల వేల జబర్దస్త్ టీం తో పాటు మరికొంతమంది సింగర్స్ ప్రజలనుఆటపాటలతో ఆకట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రజలు వేలాదిగా తరలివచ్చి జమ్మి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇల్లందు డి.ఎస్.పి, కె,వెక్కన్న బాబు, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, తమ బలగాలతో పూర్తిస్థాయి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. డి.ఎస్.పి స్వయంగా కార్యక్రమంలో పాల్గొని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఇటువంటి అవాంఛనీయ సంఘటనకు తావివ్వకుండా చర్యలుతీసుకున్నారు..లిలిలి ఇల్లందు ఫారెస్ట్ గ్రౌండ్లో ఏర్పాట్లు చేసే విషయంలో పాలకవర్గం విఫలమైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తప్ప ప్రజల్లో ఏమాత్రం పట్టించుకోలేదని వీఐపీ, వీఐపీ, లకు మాత్రమే ప్రాధాన్యసిస్తూ ప్రజలను విస్మరిస్తూ హేళనగా మాట్లాడారని నిందించారు. చివరకు పోలీసులకు హుకుం జారీ చేసే విధంగా వ్యవహరించారని నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుభవం లేని వారు కార్యక్రమాలు నిర్వహిస్తే ఇలానే ఉంటుందని మరికొందరు విమర్శించారు.

## తెలంగాణలో మద్యం అమ్మకాల్లో సరికొత్త రికార్డ్!

**గత సంవత్సరపు అమ్మ కాలనీ బ్రేక్ చేసిన ఘనత. మద్యం ప్రియుల జోష్ తో ఖజానాలో కోట్ల రూపాయల లాభాలు**




**ఇల్లందు, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** తెలంగాణలో దసరా పండుగ వేళ మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. కేవలం 4 రోజుల్లోనే లిలిరూ. 755.14 కోట్ల విక్రయాలు. నమోదై, గత ఏడాది దసరా రికార్డును బ్రేక్ చేశాయి! లిక్కర్ అమ్మకాలు: 6.83 లక్షల కేసులు... బీర్ అమ్మకాలు: 10.44 లక్షల కేసులు.. గత ఏడాది అమ్మకాలు: రూ. 698 కోట్లు..పండుగ వేళ మద్యం అమ్మకాలు కొత్త రికార్డులు సృష్టించాయి.... పండుగల పేరుతో తెలంగాణ ముందు బిడ్డల ఘనత అని విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

# దుమ్ముగూడెం ఆనకట్ట పై ఫ్లాష్ బాండ్ పనులు ప్రారంభం

**అశ్వాపురం, అక్టోబర్ 21 ( మనం న్యూస్ ):** ఎలినినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని రాబోయే 250 రోజులలో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు గోదావరి నదిపై సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన దుమ్ముగూడెం ఆనకట్ట పై 1.25 కోట్ల రూపాయల ఖర్చుతో తాత్కాలిక ఎత్తు పెంచేందుకు ఫ్లాష్ బాండ్ (సాండ్ బ్యాగింగ్) పనులను మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక మీటర్ వరకు తాత్కాలిక ఎత్తు పెంచుట ద్వారా ప్రస్తుతం ఉన్న నీటి సామర్థ్యం 1.27 టీఎంసీ లకు తోడు అదనంగా 0.90 టీఎంసీల నీటిని నిల్వచేయటం జరుగుతుందని, రాబోయే రోజుల్లో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందని, సాండ్ బ్యాగింగ్ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసి నీటిని నిల్వచేయటం ద్వారా మిషన్ భగీరథ ఇన్టేక్ వెల్ ద్వారా 3 జిల్లాలకు త్రాగునీటి ఎద్దడి నివారణ, భారజాల కర్మాగారానికి, గోదావరి జలాధారిత 11 లిఫ్ట్ ల ద్వారా సాగునీటి అవసరాలకోసం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఊసా అనిల్ కుమార్, వేములపల్లి రమేష్, సర్పంచ్ లు కోర్సా కృష్ణ ఇర్పా కవిత, ఉపసర్పంచ్ లు శీలం సంజీవరెడ్డి, మేకల అంజిబాబు, జామా



ఖాదర్ బాబా, ఇర్పా లక్మన్, కాకా రాములు, బట్టా సత్యనారాయణ, బరాజు సంపత్, లంకమల్ల కొండలరావు, గాదె వెంకట రెడ్డి, జిన్నెక వెంకన్న, ఇర్పా రాజు, నేలపట్ల వెంకట్రామిరెడ్డి, రావులపల్లి నరసింహారావు, కొమరం భాస్కర్, కలేటి సాంబశివరావు, ఇర్పా రవి, పాయం సర్వేశ్వరరావు, గొల్లపల్లి నరేష్ , వేముల విజయ్, కన్నెబోయిన నాగరాజు, వల్లపు వెంకన్న, కడారీ నవీన్, కంటెం నవీన్, బట్టి వెంకన్న, దామెర్ల శ్రీను, చింతలపూడి రాజశేఖర్, పాయం అనిల్, పాయం వీరభద్రం, ఇర్పా సురేష్, ఇమ్మడి రమేష్ పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



## మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం - బూర్గంపాడు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### - కోడిపుంజులవాగు బ్రిడ్జి సమీపంలో బైక్ ప్రమాదం..
### - చికిత్సకు తరలిస్తుండగా మృతి



**మణుగూరు, అక్టోబర్ 21(మనం న్యూస్):** దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన జమ్మి వేడుకలను చూసి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మణుగూరు మండలం కూనవరం సమీపంలోని కోడిపుంజులవాగు బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన కేసుపాక నవీన్ (20), తన స్నేహితుడు అభినయ్ పాల్ అలియాస్ కళ్యాణ్ ఇంటికి మణుగూరుకు వచ్చాడు. ఇక్కడ తన స్నేహితులైన మనోజ్, సిద్ధు, పవన్‌లతో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో దసరా పండుగ సందర్భంగా సింగరేణి గ్రౌండ్‌లో నిర్వహించిన జమ్మి వేడుకలను చూసేందుకు నలుగురూ మోటార్ సైకిల్‌పై వెళ్లారు. వేడుకలు చూసిన అనంతరం అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో నలుగురూ ఒకే మోటార్ సైకిల్‌పై తిరిగి వస్తుండగా, కూనవరం సమీపంలోని కోడిపుంజులవాగు బ్రిడ్జి వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్‌పై వెనుక కూర్చున్న నవీన్ కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అధిక రక్తస్రావం కావడంతో అతడిని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే నవీన్ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేడే పోరాట యోధుడు కుమ్రం భీమ్ విగ్రహం ఆవిష్కరణ.

### - హాజరుకానున్న మంత్రి సీతక్క. - ములకపాడు మైదానంలో భారీ బహిరంగ సభ.
### - ఆకుపచ్చమయంగా ములకపాడు లక్ష్మీనగరం. -ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి.

**దుమ్ముగూడెం అక్టోబర్ 21 (మనం న్యూస్):** ఆదివాసీల ఆరాధ్య దైవం పోరాటయోధుడు కుమ్రం భీమ్ విగ్రహా ఆవిష్కరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలశీ ములకపాడు వై జంక్షన్లో నేడు వైభవంగా జరగనుంది. దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుమ్రం భీమ్ విగ్రహ ఆవిష్కరణ







కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ , మాతా సిశు సంరక్షణ శాఖ మంత్రి దానసరి సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ములకపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక గల మైదానంలో వేలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. ఇప్పటికే ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ వేదిక కమిటీ నాయకులు విస్తృత ఏర్పాట్లను పూర్తి చేశారు. బహిరంగ సభ కోసం ములకపాడు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం మైదానంలో సభా వేదిక సామియానులను సిద్ధం చేయగా విగ్రహం ఆవిష్కరించే ములకపాడు వై జంక్షన్ లో కుమ్రం భీమ్ విగ్రహాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. మండల కేంద్రం లక్ష్మీనగరం ఎస్బిఐ సెంటర్ నుండి దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వరకు ఆకుపచ్చ తోరణాలతో అలంకరణ చేయగా మండల కేంద్రం లక్ష్మీనగరం మూలకపాడు ప్రాంతాలు ఆకుపచ్చమయం అయ్యాయి. ఈ అపురూప కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లాలో ఆదివాసి ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ శాసనసభ్యులు, ఆదివాసి మేధావులు విద్య వంతులు పలు ఆదివాసి సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు, ఆదివాసి ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరు కాలున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరుకాను ఉండడంతో ఇప్పటికీ పోలీసులు విగ్రహం ఆవిష్కరించవలసిన ములకపాడు ప్రాంతాన్ని బహిరంగ సభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.



# పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

**చర్ల, అక్టోబర్ 21 (మనం న్యూస్):** శాంతిభవనం బతుకమ్మ కమిటీ ఆద్వర్యంలో బుదవారం గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులు, చీరలను పంపిణీ చేసారు. బతుకమ్మ కమిటీ నిర్వాహకులు చింతా నాగేంద్రబాబు, వానపల్లి జయ, దనికొండ చిన్నారిల



చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. గత వారం జరిగిన బతుకమ్మ సంబరాలలో ఇదే కమిటీ ఆద్వర్యంలో 200 మంది మహిళలకు చీరలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి బింబించేలా తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన సంబురాలు దిగ్విజయంగా ముగియడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసారు. నిత్యం వీదులను శుభ్రం చేసే కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో ఆశపు మాలతి, రంగు లక్ష్మినారాయణ, మాన్యం రవి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి, బతుకమ్మ వేడుక కమిటీ సభ్యులకు మెమెంటోలు అందజేత

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని పులిపాటి నగర్లో వినాయక చవితి, బతుకమ్మ వేడుకలను దిగ్విజయంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు మెమెంటోలు అందజేసి అభినందించారు. అదే విధంగా కాలనీవాసులు, పేద ప్రజలు, మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. డాక్టర్ పులిపాటి ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి హాజరై, వేడుకలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు మెమెంటోలు అందజేశారు. అలాగే సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా



దీపక్ చౌదరి మాట్లాడుతూ, పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, పేదలకు సహాయం చేయడం, పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గోల్ రాధాకృష్ణమూర్తి, కాసిం, వరప్రసాద్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, అరుణ బావ, గుమ్మడివెల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు వెలనాటి కోటి, ఏలూరు మీనా తదితరులతో పాటు కాలనీవాసులు, ఖమ్మం నగర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మనం



# పినపాక

మణుగూరు - అశ్వాపురం - పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు



## సమ్మక్క సారలమ్మ దేవాలయ ధ్వంసం..

**- నిందితులపై చర్యలు తీసుకోవాలి.. - గ్రామస్తుల డిమాండ్..**

**ఆళ్లపల్లి అక్టోబర్ 21 (మనం న్యూస్):** మండలం పరిధిలోని అనంతోగు గ్రామ శివారులో ఉన్న సమ్మక్క-సారక్క గుడిని గుర్తు తెలియని దుండగులు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ధ్వంసం చేశారు. గుర్తు తెలియని దుండగులు గుడి పైకప్పును పగలగొట్టి, లోపల ఉన్న సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల విగ్రహాలను బయట పడేశారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా గ్రామంలో కొంతమంది మధ్య వాగ్వాదం జరిగిందని ఆ వాగ్వాదంలో ఒక వ్యక్తి గ్రామంలోని కొందరిపై దాడి చేశాడని, అదే కోపంతో అతనే ఈ గుడి పైకప్పును పగలగొట్టి, విగ్రహాలను బయట పడేసి ఉంటాడని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూజా సామగ్రి గుడి ముందు చిందరవందరగా పడి ఉండడం, అమ్మవార్ల విగ్రహాలు గుడి బయటపడేసి ఉండడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసీల ఆరాధ్య దేవతలైన సమ్మక్క-సారక్క గుడిని ఇలా ధ్వంసం చేయడంపై గ్రామస్తులు, భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గుడి ధ్వంశానికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని, గుడి పునర్నిర్మాణానికి సహకరించాలని వారు కోరుతున్నారు.



## పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సన్నాహక సమావేశం

**భద్రాచలం ,అక్టోబర్ 21( మనం న్యూస్ ):** భద్రాచలం నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలి అని సమావేశంలో నేతల పిలుపు నిచ్చారు.భద్రాచ ్లంలోని తెలంగాణ పర్యాటక ప్రాంగణంలో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం లోక్‌సభ సభ్యులు రాంసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ లోక్‌సభ సభ్యులు పోరిక బలరాం నాయక్, పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల బాధ్యులు కేతావత్ శంకర్ నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటి దేవి ప్రసన్న, పూర్వ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, పెరిక నిగమ ఉపాధ్యక్షులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, భద్రాచలం పెద్ద గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ...**

పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, నియోజకవర్గంలోని పట్టభద్రులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్ర ఓటరును కలిసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం క్షేత్రస్థాయిలో సమష్టిగా పనిచేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

**పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ**

పట్టభద్రుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, విద్యావంతుల ఆకాంక్షలకు ప్రాధాన్యం కల్పించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టభద్రుల అభ్యున్నతికి కృషి చేస్తూ, వారి సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తనకు మద్దతుగా నిలిచి, ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో శాసనమండలి ఎన్నికల కార్యాచరణ, పట్టభద్ర ఓటర్లను కలవడం, పార్టీ శ్రేణుల సమన్వయం, అభ్యర్థి విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

# గోతులు తీశారు.... పిల్లర్లు మరిచారు...!

**- ప్రమాదం సంభవిస్తేనే స్పందిస్తారా...?**
**విద్యార్థుల భద్రతకు భరోసా ఏది..?**
**- పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా మారిన పిల్లర్ల గోతులు...!**
**- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆందోళన.**



**పినపాక, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని బొమ్మరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం గోతులు తవ్వి నెలలు గడుస్తున్నా పిల్లర్లు నిర్మించకపోవడంతో విద్యార్థుల ప్రాణ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన పాఠశాల పరిసరాల్లోనే ప్రమాదకరమైన గోతులు ఉండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రమాదం జరిగితే బాధ్యులెవరు...?**

ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, తాత్కాలిక పంచాయతీ భవనం పక్కపక్కనే ఉన్నాయి. దీంతో ప్రతిరోజూ చిన్నారులు, పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు ఆ ప్రాంతానికి రాకపోకలుసాగి స్తుంటారు.అంగన్వాడీకి వచ్చే చిన్నారులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆడుకుం టూ లేదా నడుస్తూ ప్రమాదవశాత్తు గోతుల్లో పడితే పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. చిన్నారులకు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ప్రమాదం జరగకముందే అధికారులు అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గోతుల చుట్టూ కనీస రక్షణ



ఏర్పాట్లు కూడా లేకపోతే పిల్లల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీస్తున్నారు. గోతులు తవ్వి నెలలు గడుస్తున్నా పిల్లర్లు నిర్మించకపోవడం, సమస్య పరిష్కారానికి చర్యలు కనిపించకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని స్థానిక సెక్రటరీ సంబంధిత మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**- అధికారులు ఇప్పటికైనా స్పందించాలి...!**

పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, అప్పటివరకు గోతుల చుట్టూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిన్నారులు ప్రమాదాలకు గురికాకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత పంచాయతీ అధికారులు, విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని బొమ్మరాజుపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోండి

**- ఎదుటివారికి సహాయం చేసినపుడే సార్థకత**
**- విద్యార్థులకు సహాయం చేసే గుణం అలవర్చండి**
**- సిఐ రాజువర్మ పిలుపు**



**చర్ల, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని, ఎదుటి వారికి సహాయపడినపుడే మానవ జీవితానికి సార్ధకత ఉంటుందని సిఐ రాజువర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ అదనపు అడ్వకేట్ జనరల్ పేరా రజనీకాంత్ రెడ్డి మండలంలోని రాళ్లగూడెం మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాలకు అందచేసిన ఆర్ వో వాటర్ ప్లాంట్ ను సిఐ రాజువర్మ ప్రారంభించారు. గత ఆగస్ట్ లో చర్లలో జరిగిన దివంగత సివికే రావు వర్ధంతి సభకు ఆయన కుమారుడు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ సివి సతీష్ కుమార్



ఆహ్వానం మేరకు రజనీకాంత్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలను రజనీకాంత్ రెడ్డి సందర్శించిన సందర్భంలో అక్కడ నెలకొన్న త్రాగునీటి సమస్యను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందిన ఆయన పాఠశాలకు ఆర్ వో ప్లాంట్ ను అందచేసారు. ఈ సందర్భంగా చీమలమర్రి మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సభలో సిఐ ముఖ్య అతిదిగా హాజరయి ప్రసంగించారు. ఇచ్చిన హామీ మేరకు ఏఏజి ఆర్ వో ప్లాంట్ అందచేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని, అటువంటప్పుడే జన్మకు సార్ధకత ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు దాతలు అందచేసిన సహాయాన్ని సద్వినియోగం చేసుకొని చదువులపై దృష్టి సారించాలన్నారు. ప్రతి విద్యార్ధి విద్యపై దృష్టి సారించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో బాగస్వాములు కావాలన్నారు. ఈ తరం పిల్లలకు సహాయ చేసే గుణం గల వారిగా అలవర్చడంలో ఉపాధ్యాయులు కీలక భూమిక పోషించి దేశానికి ఉత్తమ పౌరులను అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ సివి సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అదికారి కనపర్తి ఈదయ్య, మండల విద్యాశాఖ అదికారి పరిటాల వెంకటరమణ, ఆత్మకమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు, ఇర్రంకి ఉదయప్రభాకర్, పాఠశాల ప్రదానోపాద్యాయుడు ఉయికా బాలకృష్ణ, తడికల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీజే చప్పలతో హోరెత్తిన గ్రామం...

- మహిళలు యువత నృత్యాలతో సందడి
- పిండిప్రోలులో ఘనంగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు
- భక్తి పారవశ్యంలో పిండిప్రోలు..
- అంబరాన్నంటిన దుర్గమ్మ ఉత్సవాలు!
- భాజాభజంత్రీల నడుమ అమ్మవారి చివరి రోజు ఊరేగింపు..
- ఆనందోత్సవాల్లో గ్రామ ప్రజలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 21 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు భక్తి భావం ఉప్పొంగింది సంప్రదాయ సంస్కృతి సజీవంగా కనిపించింది యువత ఉత్సాహం, గ్రామ ప్రజల ఐక్యత కలగలిసి పిండిప్రోలు పల్లెను పండుగ శోభతో నింపాయి. దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన అమ్మవారి చివరి రోజు ఊరేగింపు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా సాగింది. భాజాభజంత్రీల నడుమ అమ్మవారి ఊరేగింపు కొనసాగగా గ్రామ వీధులన్నీ సందడిగా మారాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సంప్రదాయానికి ప్రతీకగా, యువత ఉత్సాహానికి నిదర్శనంగా!....**

దుర్గమ్మ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలు మాత్రమే కాదు గ్రామ ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే ఐక్యతా ఉత్సవాలు కూడా. పెద్దల ఆశీస్సులు, యువత భాగస్వామ్యం, మహిళల భక్తిశ్రద్ధలు కలగలిసి పిండిప్రోలులో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరి రోజు ఊరేగింపులో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి వీడ్కోలు పలికారు."పండుగలు మన సంప్రదాయానికి ప్రతిబింబాలు.. ఐక్యతకు నిలువెత్తు నిదర్శనాలు!"

**యువత ముందుంటే.. సంప్రదాయాలకు తిరుగులేదు!**

గ్రామ సంస్కృతిని కాపాడటంలో యువత పాత్ర ఎంతో కీలకం. ఆధునిక కాలంలోనూ మన ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ, పెద్దల మార్గదర్శకత్వంలో పండుగలను నిర్వహించడం అభినందనీయం. పిండిప్రోలు యువత చూపిన ఉత్సాహం, గ్రామ ప్రజల భాగస్వామ్యం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. భక్తితో పాటు క్రమశిక్షణ, ఐక్యతతో ఉత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకురావచ్చు. "యువతలో ఉత్సాహం.. పెద్దలలో అనుభవం.. అందరిలో ఐక్యత ఉంటేనే గ్రామ సంస్కృతి పదికాలాల పాటు పదిలం!"

**అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలి!**

దుర్గమ్మ ఆశీస్సులతో పిండిప్రోలు గ్రామం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రైతులు పాడిపంటలతో కళకళలాడాలని, యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. ఉత్సవాలు ముగిసినా అమ్మవారి ఆశీస్సులు, భక్తుల మనసుల్లో నిండిన భక్తిభావం చిరకాలం నిలిచిపోతాయని పేర్కొన్నారు.

**"ఉత్సవాలు ముగుస్తాయి.. కానీ భక్తి మిగులుతుంది! ఊరేగింపు ముగుస్తుంది.. కానీ ఐక్యత కొనసాగుతుంది!"**

పిండిప్రోలు దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల భక్తికి, సంప్రదాయ పరిరక్షణకు, యువత ఉత్సాహానికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పిండిప్రోలు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చామకూరి రాజ్ కుమార్ తాత మనోజ్ కుమార్ తాత రవీందర్ గజ్జల వీరందర్ చామకూరి వెంకన్న షేక్ బాషా, మీగడ కళ్యాణ్, ధనియాకుల కార్తీక్ ధనియాకుల కార్తీక్, అర్ వీరయ్య, గంధం వినయ్, చామకూరి శరత్. చామకూరి నాగ, జానీ ఎస్ కే జానీ, ధనియాపురం లోకేష్, ఎస్కే మైబు, పప్పుల బంటి, చామకూరి రాజు, పసలాది ముత్తయ్య, పులుగుజ్జ జగదీష్, ఎస్.కె పండు, ఇంకా ప్రవీణ్, అక్కినపల్లి నరేష్, నాతి సత్యం, తదితరులు పాల్గొన్నారు







# వైభవంగా కొత్తబజార్ శ్రీ దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర





**తిరుమలాయపాలెం అక్టోబర్ 21 :** సాంస్కృతిక కార్యక్రమాలు, వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు నిమర్జన శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.కొత్త బజార్ సెంటర్లో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.11వ వార్షికోత్సవం సందర్భంగా 32మంది స్వాములు అమ్మవారి దీక్షలు తీసుకొని శ్రీ దుర్గామాత ఉత్సవాలు ప్రతిరోజు ఎంతో భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి పూజలు నిర్వహించారు దేవి నవరాత్రులలో భాగంగా ఐదవ రోజు మహా అన్న ప్రసాదం(అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు.సరస్వతి పూజా కార్యక్రమం అలాగే కుంకుమ పూజ కార్యక్రమంలు కూడా నిర్వహించారు.అమ్మవారి నిమజ్జనాన్ని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు డిజె చప్పుళ్ళు, వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగింపు చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాతను అందంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అమ్మవారి దీవెనలు పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గడపగడపకు అమ్మవారి ఆశీస్సులు అందిస్తూ, భక్తులకు దీవెనలు ప్రసాదిస్తూ దుర్గామాత ఊరేగింపు సాగింది. భక్తుల జయజయధ్వానాలు, మంగళవాయిద్యాలతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అనంతరం భక్తుల కోలాహలం మధ్య అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. భక్తుల భాగస్వామ్యంతో నిమజ్జన వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ దంపతులు అలాగే 11వ వార్డ్ నెంబర్ కొంగర వీరాంజనేయులు 10వ వార్డ్ నెంబర్ గుండా ఆంజనేయులు కమిటీ సభ్యులు దాసరి జనార్ధన్. దాసరి రవికుదుర్ల రంగయ్య. పుల్లెంల వెంకన్న.దేశోజు తార్నాచారి.గూడూరు ఉమామహేశ్వర్.గూడూరు శేఖర్. భూక్యా ఆంజనేయులు.ఏలే నాగరాజు. కొంగర రాజేష్. పుల్లెంల సోమయ్య. పడకంటి గణేష్.దాసరి వెంకన్న. పెనుగొండ శ్రీకాంత్.బాలెం ఉదయ్. దంచాల మల్సూర్. తవడబోయిన పుల్లయ్య. తవడబోయిన నాగయ్య.తవడబోయిన మల్సూర్. షేక్ బిక్కు. షేక్ అల్లావుద్దీన్. రజాక్. చిందం రాకేష్ వేదం హరిహర కుమార్. గూడూరు హరీష్. తాటికొండ మనోజ్. తాటికొండ ఆనంద్. గ్రామం మహిళలు కోలాట మహిళలు గ్రామ యువత గ్రామ పెద్దలు తదితరులు అమ్మవారి నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్నారు.



# మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌కు రూ.50 లక్షలు మంజూరు

## కేటాయించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

## 28న మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సమావేశం

## నవంబర్ 15న మున్నూరుకాపు వన సమారాధన

**ఖమ్మం, అక్టోబర్ 21(మనం న్యూస్):** పెండింగ్‌లో ఉన్న మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 50 లక్షల రూపాయల నిధులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విడుదల చేశారు. 6 నెలలలో ఫంక్షన్ హాల్ నిర్మాణం జరగాలని ఆయన సూచించారు. బుధవారం ఉదయం మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన మున్నూరుకాపు ముఖ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్య విషయాల గురించి చర్చించారు. జిల్లా నూతన కార్యవర్గ సమావేశాన్ని ఈ నెల 28న మున్నూరు కాపు హాస్టల్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే నెల కార్తీక మాసం నవంబర్ 15న ఆదివారం మున్నూరుకాపు వనసమారాధన నిర్వహించాలని తీర్మానించారు. తదుపరి ఖమ్మం నగరం కొత్తగూడెం సమీపంలో గల చెరుకూరి మామిడి తోట ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు, గౌరవ సలహా దారులు పొదిల రవి కుమార్, పారా నాగేశ్వరరావు, మెంతుల శ్రీశైలం, పసుపులేటి నాసరయ్య, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్, కోశాధికారి మడూరి పూర్ణ, మున్నూరు కాపు ప్రముఖులు తాళ్లూరి హనుమంతరావు, జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మాటేటి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం నాగేశ్వరరావు, ఖమ్మం నగర అధ్యక్షులు పారా ఉదయ్ , నగర కోశాధికారి, నరసింహరావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు నానబాల హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుమలశెట్టి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.